VISALAANDHRA VIJAYAWADA Phone No. 276

4 పేజీలు ఒక అణా రిజిస్టరు నెం A 193

నెలాఖరున రాజభాషా విచారణ సంఘం నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 18

నేడు కేంద్ర ప్రభుత్వం నియమించిన రాజభాషా విచారణ సంఘం ఈ నెలాఖరున తన నివేదికను సమర్పించవచ్చునని దేశ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ బి. యన్. దాతార్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ: గురువారం జూలై 19, 1956 ★ సంచిక 96

ద్వితీయ ప్రణాళిక నిర్వహణకు విదేశాలనుంచి సహాయం

న్యూఢిల్లీ, జూలై 18

మన ద్వితీయ ప్రణాళిక నిర్వహణకు అమెరికా, బ్రిటన్, సోవియట్ దేశాలు ఋణాలివ్వడానికి, ఎగుమతి సంబంధమైన పోటీ కల్పించడానికి సంసిద్ధత వెలిబుచ్చాయని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో చెప్పారు.

పశ్చిమదేశాల్లో నిప్రజాతంత్రమూ, స్వాతంత్ర్యమూ ఒట్టిబూటకం

శ్రమజీవులను కొల్లగొట్టడానికి పెట్టుబడిదార్లకు మాత్రమే అక్కడ స్వేచ్ఛకలదని కృశ్చేవ్ వివరణ

సోషలిస్టు దేశాల గొంతు నులిమివేయటం ఎవరితరమూకాదని ఉద్ఘాటన

మాస్కో, జూలై 18

'స్వేచ్ఛా ప్రపంచం' అని పిలవబడుతున్న పాశ్చాత్య దేశాలలోని స్వాతంత్ర్యం వట్టి బూటకమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కృశ్చేవ్ నేడిక్కడ స్పష్టం చేశారు. సోషలిస్టు దేశాల గొంతు నులిమివేయటం ఇక ఎవరితరం కాదని ఆయన ఉద్ఘాటించారు.

జర్మనీ ఏకీకరణను సాధించటానికి అత్యంత సహనశీలంతో కృషి చేయవలసి వుంటుందని తూర్పు జర్మన్ నాయకుల గౌరవార్థం క్రెమ్లిన్‌లో నేడు ఏర్పాటుచేయబడిన సన్మాన సభలో ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కృశ్చేవ్ స్పష్టంచేశారు.

సోవియట్ నాయకులతో సంప్రతింపులు జరిపే నిమిత్తం నిన్న మాస్కో నగరానికి అరుదెంచిన తూర్పు జర్మనీ ప్రధాని ఓటో గ్రోత్వాల్‌కు, తూర్పు జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీ కార్యదర్శి ఉల్‌బ్రెట్‌కు, తూర్పు జర్మనీలోని తదితర సభ్యులకు నేడు క్రెమ్లిన్ భవనంలో సన్మానం ఏర్పాటు చేశారు.

నికిటాకృశ్చేవ్ తన ప్రసంగంలో యింకా యిలా పేర్కొన్నారు:

"తూర్పుజర్మనీ నాయకులతో సంప్రతింపులు జరపటానికి పశ్చిమ జర్మనీ యింకా సుముఖత చూపకపోయినంత మాత్రాన మీరు వ్యధ చెందవలసిన పని లేదు; వారు మీ వాక్టిల్లోకివచ్చి తలుపుతట్టి పిలిచే తరుణం రాకపోదు.

"అక్టోబరు విప్లవానంతరం సోవియట్ యూనియన్ గొంతు నులిమివేయాలని తలపెట్టిన పశ్చిమ దేశాలవారి ఆటలు సాగలేదు. అలాగే యిప్పుడు సోషలిస్టు దేశాల గొంతులను నులివివేయటంకూడా వారితరం కాదు.

"పశ్చిమదేశాల బలం గొప్పదన్న విషయం నాకు తెలుసు. వారిబలాన్ని నేనేమీ తక్కువ అంచనావేయబోవటంలేదు. అయితే సోషలిస్టుదేశాల బలంకూడా ఏమంత తక్కువైనదికాదని మాత్రమే స్పష్టంచేయదలచుకొన్నాను" అని చెప్పి, నికిటా కృశ్చేవ్ ప్రక్కనేవున్న సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ రుకోసోవ్ వైపుకు తిరిగి "అవును కదూ" అని ప్రశ్నించారు.

పశ్చిమదేశాలవారు తమకు తాము "స్వతంత్ర ప్రపంచం" అని నామకరణం చేసుకోటాన్ని ప్రస్తావించి కృశ్చేవ్ నవ్వుతూ యిలా అన్నారు.

"ఆ స్వాతంత్ర్య గుళికలను పంచదారలో కలిపి యిచ్చినా మేము మింగలేము. అలాంటి స్వతంత్ర ప్రపంచం మాకు అక్కర్లేదు. 39 ఏళ్ళనాడు ఆ కూపంనుంచి మేము బయటపడ్డాం; అటు పిమ్మట లెనినిస్టు సూత్రాల ప్రాతిపదికపై మా రాజ్యాన్ని మేము జయప్రదంగా నిర్మించుకొంటున్నాం.

పశ్చిమ దేశాలలోని పత్రికా 'స్వాతంత్ర్యా'న్ని గురించి ముచ్చటిస్తూ ఆయన ఇలా అన్నారు:

"పశ్చిమ దేశాలలో కార్మిక వర్గానికి పత్రికా స్వాతంత్ర్యం వుందంటారు. అయితే సొంతపత్రికలను నడుపుకొనేందుకుగానీ సొంత రేడియోలను వెలకొల్పుకొనేందుకుగానీ వారి వద్ద డబ్బు వుండదు".

సామ్రాజ్యవాదులు తమ దేశాలలోని ఎన్నికల పద్ధతిని గురించి గొప్పగా పొగడుకోవటాన్ని ప్రస్తావించి కృశ్చేవ్ యిలా అన్నారు:

"చట్టబద్ధంగా ప్రజలచేత ఎన్నుకోబడిన గాలేమాలా ప్రభుత్వాన్ని పశుబలంతో కూలద్రోసేందుకు ఆ ప్రబుద్ధులే సైనిక బలాలను పురికొల్పిన విషయం ప్రపంచం మర్చిపోలేదు. 1954 లో జరిగిన జెనీవా ఒప్పందం ప్రకారం వియత్నామ్‌లో ఈపాటికి ఎన్నికలు జరిగివుండాల్సింది. అయితే దక్షిణ వియత్నాంలో ఏర్పడిన 'ప్రజాతంత్ర ప్రభుత్వం' పుణ్యమా అంటూ ఆ ఎన్నికలు జరగకుండా పోయాయన్న విషయం ఎవరు మరచిపోతారు?

"ఆ 'స్వతంత్ర' ప్రపంచంలోపట్టి ప్రజాతంత్రం అంటే ఇలాంటిదే. అక్కడ శ్రమజీవులను నిరాటంకంగా కొల్లగొట్టటానికి పెట్టుబడిదారులకు మాత్రం సంపూర్ణమైన స్వేచ్ఛ దొరుకుతుంది" అని నికిటాకృశ్చేవ్ అన్నారు.

చైనాలో రైతు రుణ సహకార సంస్థలు

రైతాంగంలో నూటికి 77 వంతులు సభ్యులుగా చేరారు

పెకింగ్, జూలై 17

చైనాలోని రైతు కుటుంబాలలో నూటికి 77 వంతులు రుణ సహకార సంస్థలలో సభ్యులుగా చేరినట్లు చైనా వ్యాపారసాయికపు బ్యాంకు నేడిక్కడ ప్రకటించింది.

ఈ సహకార సంస్థలలో యిప్పటికి 9 కోట్ల 10 లక్షల రైతు కుటుంబాలు సభ్యులుగా చేరాయి.

ఈ సహకార సంస్థల సభ్యులు చెల్లించిన మొత్తం షుమారు 57 కోట్ల రూపాయలు కాగా, ఈ సహకార సంస్థలు రైతులకు రుణాలు చేసిన రుణాల మొత్తం 202 కోట్ల 50 లక్షల రూపాయలు.

గ్రామీణ ప్రాంతాల్లో పెట్టుబడి అవుతున్న డబ్బును దేశావసరాలకు ఉపయోగపడేటట్లు చేసేందుకు ఈ రుణసహకార సంస్థలు స్థాపించబడ్డాయి.

బర్మాలో భూకంపం

29 మంది దుర్మరణం: అపారమైన ఆస్తి నష్టం

రంగూన్, జూలై 17

మాండలేలోను, ఉత్తర బర్మాలోని మరికొన్ని ప్రాంతాలలోను గత రాత్రి భూకంపం సంభవించిన ఫలితంగా అపారమైన ధన, ప్రాణ నష్టం వాటిల్లినదని నేటికక్కడకు చేరుతున్న సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

మాండలేలో రాత్రి పది గంటల సమయంలో భూమి ఒక నిముసంసేపు కంపించింది. ఆ తర్వాత స్వల్పమైన భూకంపనలు షుమారు 17 సార్లు సంభవించాయి.

ఇంత వరకు అందిన సమాచారాన్ని బట్టి కనీసం 29 మంది అయినా ఈ భూకంపం మూలాన చనిపోయివుంటారని తెలుస్తోంది.

విరాటినదీలోయలో పలుచోట్ల కూడా భూమికంపించిందని వాతావరణ పరిశోధనశాఖవారు ధృవపర్చారు. ఈ భూకంపానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇంకా ఇక్కడకు చేరలేదు.

'కొత్తపార్టీలకు ఎన్నిక చిహ్నాలు కేటాయించు'

ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ సేన్ ప్రకటన

నాగపూర్, జూలై 7

డాక్టర్ లోహియాగారి సోషలిస్టు పార్టీ, సంయుక్త మహారాష్ట్ర సమితి లాంటి కొత్తరాజకీయ పార్టీలకు వచ్చే జనరల్ ఎన్నికల్లో పార్టీ చిహ్నాలను కేటాయించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ సుకుమార్ సేన్ నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ తెలియజేశారు.

వాటికి దేశంలోవున్న బలమేమిటో తెలియదు గాబట్టి కొత్త పార్టీలకు నూతన చిహ్నాలను కేటాయించడం సాధ్యంకాదన్నారు.

ఈ పార్టీల తరఫున ఎవరైనా పోటీ చేయదలచుకుంటే వారు సైకిల్, కత్తెర లాంటి వాటిలో ఒకదానిని కోరుకోవాలని, ఈ విషయాన్ని ఆ పార్టీ, పోటీచేస్తున్న వారి తాలూకా అభ్యర్థి ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాలని చెప్పారు.

ఎన్నికలైన తరువాత ఈ కొత్త పార్టీలకు దేశవ్యాపితంగాగాని, లేక రాష్ట్రవ్యాపితంగాగాని మొత్తంపోలు అయిన వోట్లలో నూటికి మూడు వోట్లకుపైగా వచ్చినపక్షంలో వాటిని రాజకీయపార్టీలుగా ఇకనుండి ఎన్నికల కమిషన్ గుర్తించగలదని శ్రీ సుకుమార్ సేన్ వివరించారు.

జనరల్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి గాబట్టి ఇంకా ఉప ఎన్నికలను జరుపబోమని ఇటీవల ఎన్నికల కమిషన్ ప్రకటించిన నిర్ణయాన్ని ఆయన వివరించుతూ ప్రత్యేక పరిస్థితులలో ఆట్టే కిట్ట లేకపోతే ఉప ఎన్నికలకు అవకాశమిస్తామన్నారు.

బ్యాలెట్ కాగితాలపై మార్కింగ్ పద్ధతిని ప్రవేశపెట్టడంపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నామని చెప్పారు. ప్రబలం కోరినపక్షంలో ఈ పద్ధతిని వచ్చేజనరల్ ఎన్నికల్లోపట్టణాలలో ప్రయత్నించి చూస్తామన్నారు. ఈ పద్ధతి జయప్రదమైతే ఆతరువాత వచ్చే జనరల్ ఎన్నికల్లో ఈ పద్ధతిని అన్ని ప్రాంతాల్లో ప్రవేశపెట్టడానికి యత్నిస్తామన్నారు.

వోటర్ల జాబితాలో చేర్పులు, మార్పులుచేసే అధికారం తహసీల్దార్లకు వుండాలన్న ప్రతిపాదనను శ్రీ సుకుమార్ సేన్ తన ఆమోదాన్ని తెలిపారు.

శ్రీ సేన్ రేపు ఇక్కడనుండి విమానంలో బయలుదేరి బెంగుళూరు వెడతారు. అక్కడ ఆయన దక్షిణాది ఎన్నికల ఆఫీసర్ల సమావేశంలో పాల్గొంటారు.

మాతృభాషల్లోనే విజ్ఞానశాస్త్రాల బోధన

ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆచార్య బోస్ అభిప్రాయం

అల్లాహాబాద్, జూలై 18

విద్యార్థులకు సులభంగా అర్థం కావడానికి విజ్ఞానశాస్త్రాలను మాతృభాషల్లోనే బోధించాలని విశ్వభారతి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రఖ్యాత భారతీయ భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్త అయిన ఆచార్య సత్యేంద్ర నాథ్ బోసు అన్నారు.

అల్లాహాబాద్ యూనివర్సిటీ రిటైర్డ్ ఫ్రొఫెసర్ల మీటింగుకు సంబంధించి అధ్యాపకుల, విద్యార్థుల సమావేశంలో ఆచార్య బోసు నిన్న సాయంత్రం ప్రసంగిస్తూ, విజ్ఞాన శాస్త్రంలోని కొన్ని ఇంగ్లీషు వాంకీతక పదాలను మన భాషల్లోకి తీసుకొన్నా నష్టమేమీ లేదన్నారు. ప్రాచీనకాలంలో కూడా సాంకేతిక విషయాలకు సంబంధించిన విదేశీ పదాలను మన భారతీయ భాషల్లో కలుపుకొన్నామని ఆయన చెప్పారు.

అయితే మన దేశంలో ఇంగ్లీషు భాషను అట్టిపెట్టుకోవలసిన అవసరం గలదని నొక్కి వక్కాణించారు.

విదేశ మతప్రచారకుల అవాంఛనీయ చర్యలు

దేశభద్రతకు భంగకరమని మధ్యప్రదేశ్ విచారణ సంఘం హెచ్చరిక

నాగపూర్, జూలై 17

మతం మార్పించడం మాత్రమే ఏకైక లక్ష్యంగా గల విదేశ మత గురువులను పంపించివేయాలని మధ్యప్రదేశ్‌లో క్రైస్తవ మతగురువుల కార్యకలాపాలను విచారించిన కమిటీ సిఫార్సు చేసింది. విదేశ మతబోధకులు విస్తారంగా రావడం అవాంఛనీయమని, దానిని అరికట్టాలని సూచించింది.

1954 లో నియమించబడిన ఈ కమిటీకి నాగపూర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ నియోగి అధ్యక్షుడు. వీరు 77 కేంద్రాలను దర్శించారు. వ్రాతమూలకంగానూ, మౌఖికంగానూ వాఙ్మూలాలను తీసుకున్నారు.

మతప్రచారం హక్కు భారతీయులకుమాత్రమే ఇవ్వబడిందని, బలప్రయోగంతోను, మోసంతోనుజరిపే మతాంతరీకరణలు చెల్లవని స్పష్టం చేస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని కమిటీ సిఫార్సు చేసింది. కమిటీ తన నివేదికలో ఇంకా ఇలా పేర్కొన్నది:

పాశ్చాత్యరాజ్యాల ఆధిపత్యాన్ని స్థాపించడంకోసం ప్రపంచవ్యాప్తంగా అమలుజరుగుతున్న విధానంలోభాగంగానే, ఇండియాలో మతబోధన సాగుతున్నది. క్రైస్తవేతర సమాజాలను చిన్నాభిన్నం చేయడానికి, క్రైస్తవ మైనారిటీ కేంద్రాలను స్థాపించడమే దీని లక్ష్యం. ఆదివాసులలో అధిక సంఖ్యకు ఈ విధంగా మతం మార్పించడం దేశభద్రతకు భంగకరంగా వుతుంది.

మత కార్యకలాపాలకోసం విదేశాలనుంచి విస్తారంగా ధనం మన దేశంలోకి ప్రవహిస్తున్నది. ఈ ధనాన్ని ఉపయోగించే, మన రాష్ట్రంలో 4 వేల మందిని క్రైస్తవ మిషనరీలు మతం మార్పించారు కొండజాతుల వారిపైన, హరిజనులపైన, వారెక్కువగా కేంద్రీకరిస్తారు. ఆ ప్రాంతంలో సాంఘిక సంక్షేమ సౌకర్యాలు తగినంతగా లేకపోవడమే అందుకు కారణం.

కొన్నిచోట్ల క్రైస్తవ సంస్థలు మతేతర కార్యకలాపాలలో జోక్యం చేసుకుంటున్నాయి. పరోక్షంగా రాజకీయ వ్యవహారాలలో అవి కలగజేసుకుంటున్న సందర్భాలు కమిటీ దృష్టికి వచ్చాయి.

రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుంచి, క్రైస్తవ సంస్థలలో అమెరికన్ల సంఖ్య పెరిగింది. మత స్వాతంత్ర్యం కల్పించబడిన దేశాలకు విరివిగా మత గురువులను పంపాలని అంతర్జాతీయ మిషనరీసంస్థ నిర్ణయించడమే దీనికి కారణమని చెప్పవచ్చు.

విదేశాల సహాయంపై ఆధారపడకుండా మన దేశంలోనే స్వతంత్రమైన క్రైస్తవ మత సంస్థను ఏర్పర్చుకోడం వుత్తమం. ఈ మత సంస్థ తాము మత ప్రచారంలో అనుసరించే పద్ధతులగురించి వివరంగా ప్రభుత్వానికి తెలియజేయవచ్చు.

కమిటీ చేసిన సిఫార్సులలో ముఖ్యమైనవి ఇవి:

తల్లి దండ్రుల అనుమతి లేకుండా పిల్లలకు మతబోధ చేయరాదనే రాజ్యాంగ నిబంధనను అమలుజరపాలి. టీతోటలకు కూలీలను రిక్రూట్ చేయడంలాంటి పనులలో, మతసంస్థలకు ప్రమేయం వుండరాదు. అనాథ శరణాలయాలను నిర్వహించే బాధ్యతను పూర్తిగా ప్రభుత్వమే నిర్వహించాలి.

డాక్టర్లు మున్నగువారు తమ వృత్తి నిర్వహణలో మతాంతరీకరణ కార్యకలాపాలకు పూనుకోకుండా, నిబంధనలు ఏర్పరచాలి. ప్రభుత్వానుమతి లేకుండా మత సంబంధమైన సాహిత్యాన్ని పంచడం నిషేధించాలి.

ప్రభుత్వ మార్గాలద్వారా తప్ప, ఏ అనధికార సంస్థ విదేశీ సహాయాన్ని స్వీకరించరాదని నిర్దేశించాలి. అనధికార మతసంస్థలు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించదలిస్తే ముందుగా ప్రభుత్వానుమతి పొందాలి.

మతాంతరీకరణ మనుష్యుని మనోయిస్తే, విద్య, వైద్యసౌకర్యాల కల్పన విషయంలో క్రైస్తవ మతసంస్థల గణనీయమైన కృషి సాగించాయని కమిటీ అభినందించింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గోహత్యా నిషేధపట్ల నిర్లక్ష్యం వహించడం మిక్కిలి శోచనీయమని శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు చింది.

ఆంధ్రలో మంచినీటి ప్రణాళికలకు సాయం

ఇప్పట్లో అభించదని కేంద్రం జవాబు

న్యూఢిల్లీ, జూలై 17

అద్యతన భవిష్యత్తులో ఆంధ్రలోని నీటిసరఫరా ప్రణాళికలకు అవకాశం ఇవ్వడం సాధ్యమయ్యేపనికాదు నేడు డాక్టర్ చెలికాని వెంకటరామారావుగారి ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి తెలిపారు.

ఆంధ్ర ప్రభుత్వం గతంలో పని ప్రారంభించి తరవాయి మిగిలిపోయిన వానికోసం రు 1,71,26,000 రూపాయలు, కొత్తవాని కోసం 14 లక్షలూ ఖరీదుచేసే ప్రణాళికలను పంపిందనీ, అలాగే హైద్రాబాద్ ప్రభుత్వం గతంలో ప్రారంభించిన వానికోసం రు. 69,90000 లూ, కొత్తవాని కోసం 62 లక్షలూ, ఖరీదుచేసే ప్రణాళికలను పంపిందనీ ఆమె అన్నారు. కాని, రెండు ప్రభుత్వాలూ కూడా సాంకేతిక వివరాలను పంపివుండలేదు. వివరాలు వచ్చినా వాటిని ఆమోదించడం సాధ్యం కాదని మంత్రి అన్నారు. (వి. వి.)

21 లక్షల రూపాయల ఖర్చుతో మురికి పేటలను పరిశుభ్రంచేసే పథకాన్ని త్రివేంద్రం కార్పొరేషన్ తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించిందనీ, దీనికి కేంద్రం సాయం అడిగిందనీ ఆమె తెలిపారు.

ఆస్ట్రియాలో వామపక్ష సోషలిస్టు-కమ్యూనిస్టుపార్టీల సంలీనం

వియన్నా, జూలై 16

ఆస్ట్రియా సోషలిస్టుపార్టీనుంచి లోగడ విడిపోయిన వామపక్ష సోషలిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీలో లీనమైపోవటానికి నిశ్చయించుకొంది.

వామపక్ష సోషలిస్టుపార్టీ నాయకుడు హెర్ ఎల్విన్ స్కార్ఫ్ యీ నిర్ణయాన్ని వెల్లడిస్తూ ప్రకటనచేశారు:

ఆస్ట్రియా కమ్యూనిస్టుపార్టీ తన కార్యవిధానాలను మార్చుకొని, సొంత మార్గంలో సామ్యవాద లక్ష్యం చేరుకొనేందుకు ప్రయత్నిస్తున్నది కనుక తాము వైనిస్సహం చేసుకొన్నామని చెప్పుకొచ్చారు.



1956 జూలై 19 గురువారం
దుర్ముఖినామ సంవత్సర
ఆషాఢ శుద్ధ
ద్వాదశి రా. 7-34
జ్యేష్ఠ రా. 2-26

విశాలాంధ్ర

గురువారం 19-7-56

లక్కరాజు కమిటీ సిఫార్సులు-2

కౌలుదార్ల హక్కుల రక్షణ సమస్య తక్షణం అమలు జరపవలసిన భూసంస్కరణలలో అత్యంత ప్రాముఖ్యం వహించుకొంది. ఈవిషయంలో హైదరాబాద్, బొంబాయి, మద్రాసు వగైరా రాష్ట్రాలలో యిదివరకే కొన్ని చట్టాలు చేయబడ్డాయి. ఆంధ్రలో మాత్రం అలాంటి ప్రయత్నం ఇంతవరకు జరుగలేదు ఈనెల 10 వ తేదీన కౌలుదార్ల తొలగింపును నిషేధించుతూ ఆంధ్ర గవర్నరు ఆర్డినెన్సు జారీ చేశారు. కౌలు దారీ రక్షణ బిల్లును తెస్తామని మంత్రివర్గం ప్రకటనకూడా చేసింది.

ఐతే కౌలుదారీ శాసనం చేస్తామని ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా కబుర్లు చెబుతూ వచ్చింది. శాసనం మాత్రం రాకపోయినా ఆ బెదురుతో కౌలుదార్లను వారు సాగుచేసే భూములనుండి భూస్వాములు చాలచోట్ల తొలగించివేశారు. ఒకవేళ కౌలుదార్లు సాగు చేస్తున్నప్పటికీ కౌలుపత్రాలుగాని, చెల్లించిన మక్తాలకు రశీదులుగాని లేకుండా చేసి, భూములు తమ సాగుబడి క్రిందనే వున్నట్లుగా గ్రామ సాగు లెక్కలలో భూస్వాములు నమోదు చేయించుకుంటున్నారు. అందుచేత కౌలుదార్లకు న్యాయం జరగాలంటే మొదటి పంచవర్షకాలం నాటి నుంచి తొలగించబడిన కౌలుదార్ల విషయంపునరాలోచించవలసి వుంటుంది. తదవరకాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గుర్తించిందికూడ. ఏనప్పటికీ లక్కరాజు కమిటీ మాత్రం ఆప్రకారమైతే తేలేదు. అంతేగాదు కౌలుదారీ విధానం కొనసాగవలసిందేనని కూడ ఈకమిటీ అభిప్రాయపడింది.

కౌలురేట్లను చట్టబద్ధం చేయాలని మాత్రం లక్కరాజు కమిటీ సూచించింది. ఒకటో రకం నీటివసతులు కల్గిన భూములకు పండినపంటలో నూటికి 50 వంతులు యజమానికి చెల్లించాలని సిఫార్సుచేసింది.

ఇతర రకాల నీటివసరులున్న భూములకు పండిన పంటలో నూటికి 45 వంతులు చెల్లించాలంది. నూతులక్రింద మోట వగైరాద్వారా సాగయ్యే భూములకు పండినపంటలో నూటికి 28½ వంతులు చెల్లించాలంది. మెట్టభూములకు నూటికి 45 వంతులు చెల్లించాలంది. పసుపు, చెరకు, అరటి కాయలు, ఉల్లిపాయలు, వేరుశనగ, ప్రత్తి, తమలపాకు, మిరపకాయ, పొగాకు వగైరా వ్యాపారపంటలు సాగయ్యే భూములకు పండేపంటలో నూటికి 45 వంతులు కౌలు చెల్లించాలని సూచించింది.

మెజారిటీసభ్యులు సూచించిన పై కౌలు రేట్లు చాల హెచ్చుగా వున్నాయని అసమ్మతి తెలుపుతూ శ్రీ బి. యస్. మూర్తి గారు భిన్నాభిప్రాయాన్ని నమోదుచేశారు. కడు సూచించిన రేట్లు మెజారిటీ సూచనలకు నూటికి 5 లేక 10 వంతులు తక్కువగా వున్నాయి.

అయితే వాస్తవానికి మెజారిటీగాని కౌలుదారీ సమస్యను లోతుగా తరచి చూడనేలేదు. ప్లానింగ్ కమిషన్ తనసూచనల్లో సాగుచేసే వైతుకు ప్రభుత్వానికీ మధ్య ఒక అంతరం వుండకూడదనే అభిప్రాయం వెల్లడించింది. చెమటోడ్చి దున్ని పండించేవారికి సాగుచేసే భూములపై హక్కును ప్రసాదించడమే ద్వితీయ పంచవర్ష ప్రణాళికా లక్ష్యమనికూడ స్పష్టపరచింది. లక్కరాజు కమిటీ అందుకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించింది.

పండిన పంటలో నాల్గో వంతు లేదా ఐదో వంతును న్యాయమైన కౌలు రేటుగా ఎంచాలని ద్వితీయ ప్రణాళిక సూచించింది. కాని లక్కరాజు కమిటీ తద్విరుద్ధంగా హెచ్చు కౌలు రేట్లను సూచించి, భూస్వాములపట్ల పక్షపాతాన్ని నిరూపించుకుంది.

అంతేకాదు. దేవాదాయ, ధర్మాదాయ, విద్యాసంస్థల భూములను కౌలుచట్టాలనుండి మినహాయించాలని లక్కరాజు కమిటీ సూచించింది. నిమ్మబత్తాయి వగైరా తోటలను, తోపులను, కాఫీ, టీ, రబ్బర్ ప్లాంటేషన్లను కూడ కౌలు చట్టాలనుండిమినహాయించాలని సిఫార్సుచేసింది.

కౌలు పరిమితి ఆరేళ్లుగా వుండాలనీ, కొత్తగా సాగులోకి తెచ్చే భూమయితే 10 యేళ్లు పరిమితి యేర్పరచాలనీ (32, 33 సెక్షన్లలో) లక్కరాజు కమిటీ సూచించింది. ఐతే బకాయిలుచెల్లించలేదనో, భూస్వామ్య హక్కును తృణీకరించాడనో, పొలానికి నష్టం కలిగించాడనో ఒకసారు చూపి భూస్వామి కౌలుదారును తొలగించేందుకు అవకాశం కలుగజేసింది. అందులోనూ మన రాష్ట్రంలో కౌలుదారు చెల్లించిన మక్తాకు భూస్వామి రశీదు యివ్వడమనే అలవాటు లేనందున ఈ మినహాయింపుతో ఇంకా మిగిలివున్న కొలదిమంది కౌలుదార్లనూ భూములనుండి తొలగించే ప్రమాదముంది.

ఇన్నిగండాలుదాటి భూమిని రక్షించుకోగలిగిన కౌలుదార్లు చాల స్వల్పంగా మాత్రమే మిగులుతారు. అట్టివారికి కూడ తొలగించేందుకు లక్కరాజు కమిటీ భూస్వాములకు మరికొన్ని సౌకర్యాలు కలిగించింది. స్వంత సాగు చేసుకుంటామనే సాకుతో కౌలుదార్లను తొలగించి రు. 300/ లు శిస్తుచెల్లించే భూమిని, లేదా 180 ఎకరాలను భూస్వామి స్వాధీనం చేసుకునేందుకు (73 సెక్షన్‌లో) సావకాశం కలిగించింది. ద్వితీయ ప్రణాళికలో ప్లానింగ్ కమిషన్ రు.1600/లు ఫలసాయ మొచ్చే ఒక కుటుంబక్షేత్రం భూమిని మాత్రం స్వంత సాగుకు తీసుకునే అవకాశమిచ్చింది. ఈ రెండు సూచనలకూ ఎంత తారతమ్యమున్నదో గమనించితే లక్కరాజు కమిటీ భూస్వాముల శ్రేయోభిలాషిఅని నిక్కచ్చిగా తేలిపోతుంది.

కౌలుదారుల హక్కులకు సంబంధించిన విషయాలన్నిటిలోనూ లక్కరాజుకమిటీ సూచనలు యింత అధ్వాన్నంగా తయారయ్యాయి. కాబట్టి రైతాంగశ్రేయస్సును, ఆంధ్రదేశాభివృద్ధిని అభిలషించేవారంతా లక్కరాజుకమిటీ బూటకపు సిఫార్సులను త్రోసిపేయాలని ఎలుగెత్తి చాటాలి. సమగ్రమైన భూసంస్కరణలు తేవాలనీ, కౌలుదారుల న్యాయమైన హక్కులను రక్షించే బిల్లు తేవాలనీ తీవ్రాందోళన సాగించాలి.

ఉత్తర భారతంలో పత్రికా ప్రతినిధుల పర్యటన: 2

సాటిలేని భక్రానంగల్ ప్రాజెక్టు

కోటి ఎకరాల పంటభూములకు నీరు: 4 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి

జూన్ 24 వ తేదీ రాత్రి మాబ్రందం నిలోఖరినుండి బయలుదేరి 25, 26 తేదీలలో బ్రహ్మాండమైన భక్రానంగల్ ప్రాజెక్టు ప్రాంతాలను చూచాం.

సట్లెజ్ నది హిమాలయ పర్వతాలలోని కడపటి శ్రేణిని చీల్చుకొని బయటపడుతున్నలోయ సమీపంలో భక్రా అనే ఒక గ్రామం వుంది. ఈ ప్రాంతం పంజాబురాష్ట్రంలోనిది. ఢిల్లీకి ఉత్తరంగా 225 మైళ్ళదూరాన వుంది. ఇక్కడే సట్లెజ్ నదిపై బ్రహ్మాండమైన భాక్రాడాం నిర్మిస్తున్నారు.

పూర్వగాథ

1908 సంవత్సరకాలంలో అప్పటికి పంజాబు లెఫ్టినెంటుగవర్నరుగానున్న సర్ లూయీ జేన్ ఒకరోజున గుర్రంపై భక్రాప్రాంతానికి వేటకు పోయాడు. హిమాలయ పర్వతశ్రేణిని చీల్చుకొని క్రిందికి దూకుతున్న సట్లెజ్ నదీ ప్రవాహాన్ని గమనించాడు. అక్కడ డాం నిర్మించడం చాలా తేలికపని అని ఆయన గుర్తించాడు. తన ఉద్దేశ్యాలను బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేసాడు. కాని ఆ పరాయి ప్రభుత్వం ఆ నాడు దానిని గురించి యోచించనేలేదు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశీయ ప్రభుత్వం కొన్ని పథకాలను తయారుచేసింది. అందులో భక్రానంగల్ ప్రాజెక్టు ఒకటి.

కాఫర్ డాం

ఈ ప్రాజెక్టులో ప్రధాన భాగం భక్రా డాం. భక్రా దగ్గర ఆ ఇరుకైన పర్వతాల మధ్య సట్లెజ్ నది వెడల్పు 800 అడుగులు మాత్రమే అక్కడే డాం నిర్మిస్తున్నారు. డాం నిర్మాణానికి ఆటంకంలేకుండా వుండేందుకుగాను, తాత్కాలికంగా రెండు కొండల మధ్య ఒక కాఫర్ డాం నిర్మించారు. దీనిఎత్తు 215 అడుగులు.

టన్నెల్సు

కాని సట్లెజ్ నదీప్రవాహాన్ని యీ కాఫర్ డాం ఒక్కటే అరికట్టడం సాధ్యంకాదు అందుచే కాఫర్ డాం యిరువైపులా నున్న కొండలలోనుండి రెండు పెద్ద టన్నెల్సు తొలిచి ఆ జలాలను క్రిందికి మళ్ళించి డాం ప్రాంతానికి దిగువను కొంతదూరంలో కలిపారు. ఆ నీరు మైకి తన్నకుండా అక్కడకూడా మరో కాఫర్ డాం నిర్మించారు పైటన్నెల్సు నదికి యిరువైపులా వున్న పర్వతాలలో ½ మైలు పొడవున 50 అడుగుల ఎత్తు 50అడుగుల వెడల్పున తొలిచారు. ఈ టన్నెల్సు నిర్మించడానికి 4½ కోట్లు రూపాయిలు ఖర్చు అయ్యాయి.

డాం పునాదులు

డాం పునాదులు నది మట్టానికి 180 అడుగుల లోతునుండి కడుతున్నారు. అక్కడనుండి డాం పూర్తి అయ్యేనాటికి దాని ఎత్తు 680 అడుగుల వరకులేస్తుంది క్రింది భాగంలో డాం యొక్క పొడవు 300 అడుగులు. కాని పైకి పోయిన కొద్దీ పొడవుపెరుగుతూ 1700 అడుగుల వరకు వుంటుంది. డాం యొక్క వెడల్పు మట్టం దగ్గర 670 అడుగులు వుంది కాని పైకి లేచినకొద్దీ వెడల్పు తగ్గుతూ పైన 30 అడుగులు మాత్రమే వుంటుంది.

డాం నిర్మాణానికి కావలసినరాళ్లు యిరుక నాలుగు మైళ్లు దూరంనుండి విద్యుచ్ఛక్తి సహాయంతో బెల్ట్‌లపై గంటకు 750 టన్నుల చొప్పున డాం ప్రదేశానికి చేరవేస్తున్నారు. అక్కడ సిమెంటుసహకూడా చేర్చి యంత్రాల సహాయంతో గంటకు 400 టన్నులు కాంక్రీటు తయారు చేస్తున్నారు. మొత్తం యీ డాం నిర్మాణానికి 50 లక్షల ఘనగజాల కాంక్రీటు కావలసి వుంటుంది. ఇక్కడ ఉపయోగిస్తున్న యీ కాంక్రీటుతో ప్రపంచంచుట్టూ 8 అడుగుల వెడల్పుగల రోడ్డును నిర్మించవచ్చునని అక్కడున్నకొందరు ప్రముఖ ఇంజనీర్లు తెలియజేశారు.

గోవింద్ సాగర్

డాం పూర్తి అయిన తరువాత సట్లెజ్ నదీజలాలు డాం పైభాగంలో 56 మైళ్ళ పొడవునా విస్తరించి బ్రహ్మాండమైన సరస్సు యేర్పడుతుంది ఇదే గోబింద సాగర్. ఈ ప్రాంతంలోనున్న 366 గ్రామాలు బిలాస్‌పూర్ పట్టణముతో సహా ఆ నీటిలో మునిగిపోతాయి.

అందుకుగాను 30 వేలకు పైగా నున్న ఆ గ్రామవాసులకు యితర ప్రాంతాలలో పునరావాససౌకర్యాలు కల్పించి వారిని అక్కడకు తరలించడానికి ఇప్పటి నుండీ ప్రయత్నాలు సాగుతూన్నాయి.

పవరు హౌసులు

డాం క్రిందిభాగంలో నదికి యిరువైపుల రెండు పెద్ద పవర్ హౌసులు నిర్మిస్తారు. ఇవి 9 జనరేటింగ్ యూనిట్సును కలిగివుంటాయి. ఒక్కొక్క పవర్‌హౌస్ 90 వేల కిలోవాట్సు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి. నదికి ఒకవైపున 4 యూనిట్లు రెండోవైపున 5 యూనిట్లు వుంటాయి.

ప్రపంచంలోకల్లా ఎత్తయినది

ప్రస్తుతం కొనసాగుతున్న పనులలో పని చురుకుగా జరిగితే 1959 నాటికి యీ డాం నిర్మాణం పూర్తి అవుతుందనీ ఇది ప్రపంచంలోని పెద్దడాంలలో ఒకటనీ, ఎత్తులో ప్రపంచమంతటిలోనూ దీనిదే ప్రథమ స్థానమనీఇంజనీర్లుసగర్వంగాచెప్పారు.

ప్రమాదాలు

అతి ఇరుకైన లోయలో ఈ డాం నిర్మాణం జరుగుతున్నందున పనివారు అనేక ప్రమాదాలను ఎదుర్కోవలసి వస్తున్నది. 200 మందికి పైగా ప్రమాదాలకు గురియై మరణించారు. వారి జ్ఞాపకార్థంఆ సమీపంలో ఒకస్మారక చిహ్నం నిర్మించబడింది.

నంగల్‌డాం

భాక్రా డాం దిగువను 12 మైళ్ళ దూరంలో నంగల్ అనే గ్రామ సమీపాన మరో పెద్ద డాం నిర్మించారు. ఇదే నంగల్ డాం. దీనికి గత సంవత్సరం జూలై 8వ తేదీన నెహ్రూ ప్రధాని ప్రారంభోత్సవం జరిపారు.

ఈ డాం పునాదుల నుండి 91 అడుగుల ఎత్తువుంది. నిడివి 955 అడుగులు.

నంగల్ హైడెల్ ఛానల్

ఇక్కడనుండే నంగల్ హైడెల్ ఛానల్ ప్రారంభమై 41 మైళ్లు దిగువ నరూపార్ వరకు పోతుంది. ఈ 40 మైళ్ళ దూరంలో ఈ ఛానల్ 58 కొండవాగులనుదాటుతుంది. ఛానల్‌కు ప్రమాదం జరుగకుండా ఈ వాగులకు కొన్నిచోట్ల సైఫన్లు (వాగు క్రిందినుండి కాలువ ప్రవహించడం) మరికొన్నిచోట్ల అక్విడెక్టులు (కాలువ క్రిందినుండి వాగులు ప్రవహించడం) యేర్పాటు చేసారు.

ఈ నంగల్ హైడెల్ ఛానల్ వెడల్పు పై భాగంలో 140 అడుగులు, కట్టలు 30 అడుగుల ఎత్తునవున్నాయి. నీరు ఇంకకుండా కాలువ అంతా రివెట్ (దట్టా) చేసారు. ఈ ఛానల్‌లో 20 అడుగులలోతు నీరు ప్రవహిస్తుంది. గంగూవాల్, కోట్లా పవర్‌హౌస్‌లకు నీరు అందించడమే యీ కాలువ యొక్క ప్రధాన కర్తవ్యం.

గంగూవాల్ పవర్‌హౌస్

నంగల్ దిగువన 12 మైళ్ళ దూరంలో గంగూవాల్ పవర్‌హౌస్ నిర్మించబడింది. కాలువయొక్క తాకిడికి తట్టుకొనేందుకుగాను భూమిలో పల 67 అడుగుల లోతునుండి వేసిన బలీయమైన పునాదులపై యీ పవర్‌హౌస్ నిర్మించబడింది

దీనిలో ప్రస్తుతం 2 జనరేటింగు యూనిట్లువున్నాయి. మొత్తం 48వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతూంది. భవిష్యత్తులో మూడో యూనిట్ అమర్చడానికి తగిన వసతులు వున్నాయి. అప్పుడు మొత్తం 72 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని ఈ పవర్‌హౌస్ ఒక్కటే ఉత్పత్తి చేస్తుంది.

కోట్లా పవర్ హౌస్

గంగూవాల్ దిగువ 6 మైళ్లు దూరంలో కోట్లా గ్రామం దగ్గర యీ పవర్ హౌస్ నిర్మించబడింది. ఇక్కడ కూడా రెండు జనరేటింగ్ యూనిట్లు వున్నాయి. గంగూవాల్ పవర్‌హౌస్ మాదిరిగానే ఇక్కడ కూడా మూడో యూనిట్ నిర్మాణానికి అవసరమైన యేర్పాట్లు వున్నాయి. ఇక్కడ నుండి కూడా త్వరలో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి యత్నిస్తున్నారు. తాత్కాలికంగా 48 వేల కిలోవాట్లు అనంతరం 72 వేల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

విద్యుచ్ఛక్తి

భాక్రా-నంగల్ ప్రాజెక్టులు - పవర్ హౌస్‌ల నుండి ఉత్పత్తి అయ్యే సుమారు 4 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి పంజాబు రాష్ట్రంలోని 70 పెద్ద పట్టణాలకు, పరిశ్రమలకు; పెప్సూ, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాలలోని కొన్ని భాగాలకు సరఫరా అవుతుంది. ఇప్పటికే 1800 మైళ్లు పొడవున ట్రాన్సమిషన్ లైన్సు నిర్మించారు. నంగల్ నుండి ఢిల్లీకి సరఫరా చేస్తున్న 1 లక్షా 32 వేల ఓల్టల విద్యుచ్ఛక్తిని 2 లక్షల 20 వేలకు పెంచడానికి యేర్పాట్లు జరిగాయి. భారతదేశంలో ఇప్పటికి వున్న ఓల్టేజీలో ఇదే పెద్దది.

కాలువల నిర్మాణం

మొత్తం భాక్రానంగల్ ప్రాజెక్టు క్రింద 690 మైళ్లు నిడివి గల ప్రధాన కాలువలు, 2100 మైళ్ళు నిడివి గల ఉపకాలువలు వుంటాయి. ఈ కాలువల క్రింద ఒక్క పంజాబు రాష్ట్రంలోనేగాక రాజస్థాన్, పెప్సూ రాష్ట్రాలలో కొంత భాగం సాగవుతుంది. ఆ విధంగా కోటి ఎకరాలకు పైగా ఈప్రాజెక్టునీరు లభిస్తుంది. ప్రపంచంలో యే ఇతర ప్రాజెక్టు క్రిందా ఇంత భూమి సాగుకావడం లేదు. అందుచేత యీ విషయంలో ప్రపంచం మొత్తంలో భాక్రా-నంగల్‌దే ప్రథమస్థానమని మనం చెప్పుకోవచ్చు.

కార్మికులు, నిపుణులు

భక్రా డాం నిర్మాణంలో రోజు కి 7 వేల మందివరకు సామాన్య కూలీలు పనిచేస్తున్నారు. కంకర, ఇసుక తదితర పరికరాలు చేరవేయడం, రోడ్లు మరమ్మతులు మొదలగు పనులలో యీ కూలీలు చాలవరకు పనులు చేస్తున్నారు. వీరుగాక డాం ప్రదేశం నుండి 4 మైళ్ళ దూరనవున్న క్వారీలలో పనులు చేస్తున్న కూలీలుకూడా కొన్నివేలు వున్నారు. వారిలో అధిక భాగం నెల వేతనాలపైగాక రోజు కూలీమీదనే కంట్రాక్టర్లతరఫున పనులు చేస్తున్నారు. ఇతర ప్రాంతాలలో వలెనేవీరుకూడా ఆ కంట్రాక్టర్ల దోపిడీకి గురి అవుతూ వుంటారు.

వీరుగాక నిపుణులగు కార్మికులు (స్కిల్డ్ లేబర్సు) వేయికి పైగా వున్నారు. వీరిలో అధికభాగం నెల జీతాలపై పనులు చేస్తున్నారు. భక్రా సమీపంలో నివాస సౌకర్యాలు లేనందున వారిలో అనేకమంది పది మైళ్ళ దూరమునుండి కూడా నిత్యమూ వచ్చిపోతారు. నంగల్ పట్టణం నుండి వచ్చేవారికి మాత్రం లారీ సౌకర్యం వుంది.

అందరికి చల్లని నుంచినీరు (ఐస్ వాటర్) లభ్యమవుతుంది. డాం సమీపంలో ఒక చిన్న ఆసుపత్రికూడా వుంది.

భక్రానంగల్ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం రు. 159 కోట్లు ఖర్చుఅవుతుందని అంచనావేశారు.

గోల్డ్‌కోస్ట్ ఎన్నికలు

ప్రశాంతంగా పోలింగ్

అక్రా (గోల్డ్‌కోస్టు), జూలై 17 గోల్డ్‌కోస్టు దేశమంతటా జనరల్ ఎన్నికలు నేడు ప్రశాంతంగా జరిగిపోయాయి.

ప్రభుత్వ భవనాల ముందు జన సమూహాలు గుమిగూడి ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.

కొన్ని గంటలలోనే ఎన్నికల ఫలితాలన్నీ ప్రకటించబడనున్నాయి.

సింహళ ప్రభుత్వ మద్య నిషేధ విచారణసంఘం పనిచేసే నెలలో మద్రాసు వస్తుంది.

గుంటూరు జిల్లాలో ప్రాచీన నాణెములు

ఎంతో చరిత్ర ప్రాధాన్యం వున్నవైనం

మద్రాసు, జూలై 17

గుంటూరుజిల్లాలోని పిట్టలవారిపాలెంవద్ద దొరికిన ప్రాచీన కాలపు నాణాలపై లిపిని సరిగ్గా చదువగలిగినప్పుడు క్రీస్తుశక ప్రారంభించినాడు సౌరాష్ట్రీమును పాలించిన పశ్చిమ క్షత్రపు రాజకుటుంబానికి ఆనాటి ఆంధ్ర రాజులకూ మధ్యవున్న సంబంధ బాంధవ్యాలు విశదపడే అవకాశం వున్నదని తేలుస్తుంది.

పిట్టలపాలెంవద్ద పొలంలో దొరికిన 52 వెండి నాణాలు ఇప్పుడు గుంటూరుజిల్లాకలెక్టరు స్వాధీనంలో వున్నాయి. వాని మీద వున్న పేరు "మహాక్షత్రప విజయసింహ" — అని చదివారు.

క్రీస్తుశక ప్రారంభించినాడు ఆంధ్ర రాజులకూ, క్షత్రపరాజులకూ దగ్గర సంబంధాలున్నట్లు చరిత్ర ప్రసిద్ధమే. కాని, క్షత్రపరాజులలో 'విజయసింహ' పేరు కొత్తది.

నాణెం రెండోవైపున రాజశిరస్సు, ఏవో అరిగిపోయిన అక్షరాలూ వున్నాయి. అవి గ్రీకు అక్షరాల మాదిరిగా కనబడుతున్నాయి.

ఈ నిక్షేపం దొరికినచోట పరిశోధన కోసం తత్వగా కొన్ని బొమ్మలూ, కుండ పెంకులూ దొరికాయి వానిని బట్టి అక్కడ క్రీస్తు పూర్వం 3 వ శతాబ్దంనుంచి క్రీ. శ 1 వ శతాబ్ది వరకు ఒక గ్రామం వున్నట్లు భావించబడుతూంది.

మధ్యభారత్‌లో కిసాన్‌సభ కార్యకర్తలపై అత్యాచారం

భూస్వాములచే ఇద్దరు యువకుల హత్య

గ్వాలియర్, జూలై 17

మధ్యభారత్‌లో గుణాజిల్లాకిసాన్ సభ కార్యదర్శి సోదరులు రామసింగ్, ప్రతాప్‌సింగ్ అనే ఇద్దరు యువకులను వారిస్వగ్రామంలో భూస్వామ్య వర్గాలు కాల్చివేసారు. 14, 24 ఏళ్ళ వయస్సుగల వైఇద్దరూ, కిసాన్‌సభలో ప్రముఖులు.

ఓంకారసింగ్ అనే మరో కార్యకర్తను చెట్టుకుకట్టి, స్మృతితప్పేవరకు చావబాదారు. అదేగ్రామానికి చెందిన మరో 50 మందిని కూడా చావగొట్టారు. స్త్రీలనుసైతం వదలిపెట్టలేదు.

ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికలలో కిసాన్‌సభ సంపాదించిన విజయమే ఈదుర్మార్గాలకు కారణమని తెలుస్తున్నది. కిసాన్‌సభ బలాన్ని చూచి ఉద్రేకంతోవున్న పోలీసులు అభివృద్ధి నిరోధక శక్తులు, చాలా కాలంగా కిసాన్‌సభ నాయకులపై కుట్రపన్నుతూవచ్చారు. అధికారులకు ఈ విషయం చెప్పినా వారేమీ చేయలేదు. ఇపుడు సైతం గ్రామంలో మకాం వేసిన పోలీసులు సైదుర్ఘటనలకు కారణమైనవారిని అరెస్టు చెయ్యడానికి ఎట్టి ప్రయత్నమూ చెయ్యడంలేదు.

ఈ రాష్ట్రంలో కిసాన్ ఉద్యమంపై దాడి జరగడం ఇది రెండవసారి. నిరుడు, మధ్యభారత కిసాన్ సభ కార్యదర్శి గోతుసహాయని ఆయన స్వగ్రామంలో హత్యచేశారు.

సైవిధంగా కిసాన్ కార్యకర్తలపై దాడిచేసినవారిలో, దొమ్మీనేరానికిగాను, 25 ఏళ్ళ కఠినశిక్ష విధించబడిన ఒక వ్యక్తి వున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వ్యక్తికికూడాతుపాకిలైసెన్సు ఇవ్వడానికి ఒక ఉన్నత పోలీస్ అధికారి సహాయపడ్డాడు.

ఈ సంఘటనలపై నిష్పాక్షిక విచారణ జరిపి, దోషులను శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరవలసిందిగా, ప్రజాతంత్రపార్టీలకు, సంస్థలకు, వ్యక్తులకు కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తిచేసింది.

కరాచీలోని సి. ఐ. డి పోలీసుశాఖ రహస్య కలాపం

మరికొన్ని వివరాలు

కరాచీ, జూలై 17

కరాచీలోని రహస్య పోలీసుశాఖ కార్యాలయంవారు పాక్ ప్రభుత్వంలోని ముఖ్యుల టెలిఫోను సంభాషణలను దొంగచాటుగా విన్న ఉదంతానికి సంబంధించిన వివరాలు మరికొన్నిటిని పత్రికలు నేడు బైటపెట్టాయి.

తాత్కాలిక జేకియాంగ మంత్రిగా పనిచేస్తున్న నూరుల్ హక్ చౌధురీ గత వారంలో రహస్య పోలీసుశాఖ కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ ఒక రహస్య గదిలో కూర్చున్న కొంతమంది టెలిఫోను సంభాషణలనుదొంగచాటుగా వింటుండటం ఆయన కనిపెట్టారు. ఎవరి అనుమతిపొంది ఆ పని చేస్తున్నారని జేకియాంగమంత్రి ప్రశ్నించగా పై అధికారుల ఉత్తరువుల ననుసరించి ఆ పని చేస్తున్నట్లు వారు సమాధానమిచ్చారు. ఎవరెవరి టెలిఫోను సంభాషణలను దొంగచాటుగా వింటున్నారో, వారందరి పేరులు నమోదు చేసిన చిఠా వుందనికూడా వారు వెల్లడి చేశారు. ఆ చిఠా ఎల్లప్పుడూ పై అధికారివద్దనే వుంటుందని వారు చెప్పారు. ఆ చిఠా ఏమై పోయిందో ఇంతవరకు అంతు చిక్కటంలేదని కరాచీ పత్రికలు బయటపెట్టిన వివరాలను బట్టి తెలుస్తోంది.

"మా సైనికబలాలను తగ్గించుకోజాలం"

మార్షల్ బుల్గానిన్ లేఖకు ఫ్రెంచిప్రధాని గైమోలే జవాబు

పారిస్, జూలై 18

ప్రస్తుత పరిస్థితులలో తమ సైనిక బలాలను తగ్గించుకోటం సాధ్యపడదని ఫ్రెంచి ప్రభుత్వం నేడు సోవియట్ యూనియన్‌కు తెలియజేసింది.

లోగడ సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ వ్రాసిన లేఖకు ప్రధాని గైమోలే పంపిన జవాబును మాస్కోలోని ఫ్రెంచి రాయబారి సోవియట్ ప్రభుత్వానికి నేడు అందజేశారు.

గైమోలే తన సమాధానంలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

సమగ్రమైన నిరాయుధీకరణఒప్పందం కుదరనిదే ఫ్రెంచి ప్రభుత్వం తన సైనిక బలాలను తగ్గించుకోజాలదు.

నిరాయుధీకరణ సమస్యను పరిష్కరించటానికి ఫ్రెంచిప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషిచేస్తుంది.

సోవియట్ యూనియన్ ఇటీవల తన సైనికబలాలను తగ్గించుకొన్న విషయాన్ని ఫ్రెంచి ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొన్నదని గైమోలే తన లేఖలో పేర్కొన్నారు.

శ్రీ రాధాకృష్ణ స్వదేశాగమనం

బొంబాయి, జూలై 18

విదేశాలలో ఆరు వారాలపాటు పర్యటించి భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సైగోన్ నుంచి నేటి వుదయం 6-10 కి బొంబాయి చేరారు.

మే, జూన్ మాసాల్లో 42 చోట్ల రైల్వే సమ్మెలు

లోక్ సభలో రైల్వేల మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 17

మే, జూన్ మాసాల్లో కాల్కా, తదితర ప్రాంతాల్లో జరిగిన రైల్వే సమ్మెల ఫలితంగా భారత రైల్వేలకు సుమారు 40 లక్షల రూపాయలు నష్టం కలిగిందని రైల్వేలశాఖమంత్రి శ్రీ బి. వి. అలగేశన్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సభ్యులడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానం చెపుతూ ఈ దశలో వచ్చిన, ఈశాన్య రైల్వేలలో సమ్మెలు జరుగలేదన్నారు. ఇతర రైల్వేలలో 42 చోట్ల జరిగినాయంటూ ఈ క్రింది పేర్లను పేర్కొన్నారు.

పరేల్, కుర్లా, పూనా, లాల్‌గూడా, కాజీపేట, డోర్నకల్, బెల్లంపల్లి, పెరంబూర్, బొంబాయి, లక్నో, బదిరీ, అల్హాబాద్, కాల్కా, జోద్‌పూర్, ఢిల్లీ, న్యూఢిల్లీ, అమృతసర్, మహరాన్‌పూర్, జలంధర్, అంబాలా, కంచరపర, ఖరగ్‌పూర్, తాతానగర్, మూరి.

ఇందులో ఖరగ్‌పూర్‌లోని సమ్మె 70 రోజులుజరిగిందనీ, లాల్‌గూడాలో గంటాముప్పావు జరిగిందని ఆయన తెలిపారు.

ఈ సమ్మెలకుగల కారణాలు వేరు వేరు విధాలుగా వున్నాయన్నారు. కాల్కాలో 2650 మంది రైల్వేఉద్యోగులు సమ్మెచేయడానికి గల ప్రత్యేక కారణ మేమిటో తనకు తెలియదన్నారు. అయితే వారు రైల్వేబోర్డు అధ్యక్షునిముందు ప్రదర్శనం చేసి తమ కోర్కెలను వివరించే వినతిపత్రాన్ని సమర్పించారన్నారు. పేకమిషన్‌ను నియమించాలనీ, కాల్కాలోని వుద్యోగుల పర్వత ప్రాంతంలో వుంటున్నందుకు అదనంగా అలవెన్సు యివ్వాలనీ, రైల్వే వుద్యోగుల బిడ్డలకు ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పరచాలనీ వారు పత్రంలో పేర్కొన్నారని మంత్రి తెలిపారు.

కొన్ని కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న కోర్కెలనుకూడా తీర్చకుండా దాదాపు మూడు నెలలపాటు పెండింగ్‌లో వుంటున్నాయనీ, వాటి విషయమై సరిచేయడానికి ప్రభుత్వం సమిచర్యలను తీసుకోవలసిందని కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు ప్రొఫెసర్ హిరేన్‌ముఖర్జీ ప్రశ్నించారు.

అందుకు మంత్రి శ్రీ అలగేశన్ సమాధానంచెపుతూ ఇందుకు ఏర్పరచబడిన ప్రభుత్వ యంత్రాంగం విఫలమైనదని భావించడం పొరపాటనీ, తమ కోర్కెలను సరిగా తెలియజేసుకొని పరిష్కరించుకోవలసిన బాధ్యత కార్మికులపైనా, వారి నాయకులపైనా వున్నదని అన్నారు.

శ్రీమతి రేణూ చక్రవర్తి అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ అలగేశన్ సమాధానం చెపుతూ ఖరగ్‌పూర్ కర్మాగారంలో పనిచేసే పెయింటర్లు (రంగులు వేసేవారు), కాపీలు వ్రాసేవారూ పూర్తిగా "పైపుణ్యతగల కార్మికులు" కాదని 1948 లో ట్రిబ్యూనల్ అవార్డులో వర్గీకరణ జరిగిందనీ, దాని నిమ్పుడు మరల తీర్పుసంఘం పరిశీలనకు పంపవలసిన పని లేదనీ అన్నారు. అవసరమనుకుంటే కార్మిక సంఘం ఈ విషయమై ప్రభుత్వ సంప్రతింపుల సంఘంతో పరిష్కారం చేసుకోవచ్చునన్నారు.

బి. యస్. మూర్తి: కాల్కాలో జరిగిన దురదృష్టకర సంఘటనలమాట అటుంచి, మొత్తం అధికారుల నిరంకుశ వైఖరిమూలంగా కార్మికులలో అసంతృప్

లేఖలు

ఎన్. ఎస్. ఎల్. సి. దరఖాస్తు ఫారాలు

మహాశయా!

విజయవాడ పట్టణములో ప్రతి సంవత్సరము 4, 5 వేలమంది యస్. యస్. ఎల్. సి. విద్యార్థులు పరీక్షలకు హాజరౌతారు. ఇంకనూ చుట్టుపట్ల విద్యార్థులు గూడ యిచటనే పరీక్షా కేంద్రముగా ఎంచుకొని వత్తురు. పరీక్షకు గడువు చెల్లించు సమయము ద్వగరపడినా (ఆఖరు తేది 31-7-56) అప్లికేషను ఫారములు తాలూకాకు పంపలేదు. ఒకమారు 200, మరొకమారు 4000 ఫారములు కావలెనని టెలిగ్రాము పంపగా 200 ఫారములు పంపిరి విద్యార్థులందరూ ఫారములు దొరుకక చాలా ఆందోళన చెందుచున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే ఫారములు పంపి విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూత నివ్వవలసిందిగా కోరుచున్నాను.

ఎ. జి. కృష్ణమూర్తి,
విజయవాడ.

కమ్యూనిస్టుపార్టీనిధికి పెండ్లికానుక

గుంటూరు, జూలై 16

గుంటూరు కొరిటిపాడులో జరిగిన తమ వివాహ సందర్భంలో వడుపల్లభాపురం నాగభూషణంగారు, రు. 10/-, వడుపు శేషమ్మగారు రు. 2/- కమ్యూనిస్టుపార్టీ నిధికి కానుకగా ఇచ్చారు.

రేడియో

జూలై 20 శుక్రవారము

విజయవాడ

ఉదయం: 7-15 గానమృత; 7-30 మద్రాసు వలె; 12-30 మా॥ పా॥ విద్యార్థులకు; 1-0 గీతమంజరి; 1-50 వాద్యగీతి - రవిశంకర్: సితార్, దక్షిణా మోహనటాగూర్: తార్ సెనాయ్; 2-0 ఎ ఐ ఆర్ వాద్య సంగీతం; 2-10 ఉ॥ పా॥ విద్యార్థులకు; 2-40 ఎ ఐ ఆర్ వాద్య సంగీతం; 2-50 ప్రా॥ పా॥ విద్యార్థులకు, 5-30 పల్లవి గోపాలయ్యర్ కృతులు; 6-15 దశరథుని శాపము: రామాయణ పఠనము, వీణావాద్యము, భారత వీరాంగనలు: ముల్లమదేవి (ప్రసంగము); 7-15 రంగులరాట్నం; 7-30 రాధ, జయలక్ష్మి, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ వయొలిన్, కల్పాతి ఎ. రామనాథన్: మృదంగం; 9-15 ఆంగ్ల ప్రసంగం: ఆర్. వి. కృష్ణయ్యర్; 9-30 సుగమ సంగీత్; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాదు

ఉదయం: 7-15 ఎస్. సరోజా భేరుక్: కృతులు; 8-30 ఆర్. జి. హోనావర్: ఖయాల్; 8-45 మహమ్మద్ అజీముద్దీన్ ఖాన్: ఘజల్; 12-30 శాస్త్రీయసంగీత్; 1-0 మహిళా సమాజం - నిర్వహణ: రమాదేవి, కూనిపూడి నాట్యరీతి - ప్రసంగం; రచన: వేణు వెంకటపురాణ చంద్రరావు, వేదయంలో స్త్రీ - ప్రసంగము: టి. శారద, గురుపాదముల చెంత - బుద్ధస్తుతి: వై. సీతాకుమారి; 1-45 నాదస్వరం; 3-45 పాఠశాలల కార్యక్రమము; 5-30 మహమ్మద్ అజీముద్దీన్ ఖాన్: ఘజల్; 6-30 ఎమ్. పేరిదేవి: గీతావళి, తేనె నిల్వచేయు విధానాలు ప్రసంగం; 7-15 ఎమ్. పేరిదేవి: గీతావళి; 7-30 కర్ణాటక సంగీతం (మద్రాసు నుండి రిలే); 9-30 సుగమ్ సంగీతము (విజయవాడ నుండి రిలే); 9-50 ఆర్. జి. హోనావర్ 10-30 ప్రసార సమాప్తి.

రాజకీయ ఖైదీలను వెంటనే విడుదలచేయాలి

కోవూరు పట్టణ కమ్యూనిస్టుకమిటీ విజ్ఞప్తి

కోవూరు, జూలై 17

హైద్రాబాదు రాష్ట్రంలోనివివిధ జైళ్ళలో మగ్గుతూన్న కమ్యూనిస్టు పార్టీ, రైతుసంఘ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని నెల్లూరు జిల్లా కోవూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ హైద్రాబాదు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

వీరిని విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుసార్లు చేసిన వాగ్దానాలు ఏవీ అమలులోకి రాలేదు. విశాలాంధ్రరాష్ట్రం ఏర్పడనున్న ఈ శుభసమయంలో వీరిని విడుదలచేయాలనిహైద్రాబాదుప్రభుత్వాన్ని కోరుతున్నాం.

ఖమ్మం యువజనసంఘం తీర్మానం

తెలంగాణా పోరాటకాలంలో నిర్బంధించబడిన యువకులలో నేటికీ 49 మంది రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో మగ్గుతున్నారని, ముక్కోటి ప్రజల చిరకాలవాంఛ ఈరోజు విశాలాంధ్ర ఏర్పడునున్న ఈసమయంలో వీరిని విడుదల చేయాలని ఖమ్మంపట్టణ యువజన సంఘం తీర్మానించింది.

సమావేశాని పట్టణ యువజన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. కిషన్ గారు అధ్యక్షత వహించారు.

గత 20 సంవత్సరాలుగా పట్టణ యువజనుల హక్కులకోసం అనిశ్రమ కృషి చేసిన శ్రీ దాసరి చలపతి గారి అకాల మరణానికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. యువజన సంఘం కృషిద్వారా గాంధీనగరంలో నిర్మించిన గ్రంథాలయానికి ఈ నెల 29 వ తేదీన ప్రారంభోత్సవం జరిపించాలని ఇంకా వివిధ తీర్మానాలు ఆమోదించారు.

నందిపాడు పంచాయితీ ఎన్నికల ఫలితాలు

నందిపాడు, జూలై 16

నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా నందిపాడు పంచాయితీ ఎన్నికలు మొన్న జరిగాయి. ఈ క్రిందివారు అభ్యర్థులుగా ఎన్నికయారు. శ్రీయుతులు మందవ వెంకటస్వామి, తల్లప్పనేని ఆదయ్య, యడమకంటి ఎల్లారెడ్డి, చప్పిడి నారయ్య, నల్లబోతుల వెంకటస్వామి, కోసినపోరు నాగయ్య, యింజేల ఓలయ్యాగార్లు.

గొట్టిపాళ్ళ

పల్నాడు తాలూకా గొట్టిపాళ్ళ పంచాయితీకి శ్రీయుతులు వెండ్లి వెంకటేశ్వర్లు, కర్ణా వీరాస్వామి, పల్లపాటి వెంకటయ్య, అందుగుల దుర్గయ్య (కి), మేడబోయిన కోటయ్య, కొండ్రెడ్డి పేరిరెడ్డి, తంగిరాల హనిమిరెడ్డి గార్లు ఎన్నికయారు. వీరిలో నలుగురు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సానుభూతిపరులు ఉన్నారు.

బూరగాం

సోంపేట తాలూకా బూరగాం పంచాయితీకి శ్రీయుతులు మందపాటి చంద్రశేఖరం, ఊడిమూడి శ్రీ రామచంద్రరాజు (కమ్యూ), పొంగర రఘునాథ్, బుద్దదంగాని, జణగబంజరు పైరాగి, మద్దు శ్రీరాములు, ఇప్పిలి లాజరస్ (కి) గార్లు ఎన్నికయారు.

వివిధ పంచాయితీబోర్డు అధ్యక్షుల ఎన్నికలు

కృష్ణాజిల్లా కప్పలదొడ్డి పంచాయితీ బోర్డు అధ్యక్షులుగా శ్రీ బూసం శంకరయ్య (కమ్యూ) గారు ఎన్నికయారు.

వీరులపాడు

నందిగామ తాలూకా వీరులపాడు గ్రామ పంచాయితీ సభ్యులు సమావేశమై మహిళా సభ్యురాలుగా శ్రీమతి సూర్యదేవర బంగారమ్మగారిని, ప్రెసిడెంటుగా శ్రీ చావ సుబ్బారావు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

దామరమడుగు

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దామరమడుగు పంచాయితీ బోర్డు అధ్యక్ష పదవికి శ్రీ జక్కా వెంకయ్యగారు, మహిళా సభ్యురాలుగా శ్రీమతి విడవలూరు రామమ్మగారు ఎన్నికయ్యారు.

తిరుపతి మునిసిపల్ చైర్మన్

శ్రీ సి. ఎస్. వీరాస్వామి నాయుడు ఎన్నిక

తిరుపతి, జూలై 16

తిరుపతి మునిసిపల్ కౌన్సిలు అధ్యక్షులుగా శ్రీ సి. ఎస్. వీరాస్వామి నాయుడుగారు రెండు ఓట్ల మెజారిటీతో ఎన్నికయారు. వీరితో పోటీ చేసిన శ్రీ పి. ఎస్. గురవారెడ్డిగారికి 9 ఓట్లు మాత్రం వచ్చాయి.

అనకాపల్లి చైర్మన్‌గా శ్రీ భోగలింగంగారి ఎన్నిక

ఈ నెల 14 వ తేదీన అనకాపల్లి మునిసిపల్ కౌన్సిల్లు సమావేశమై పురపాలక సంఘ అధ్యక్షులుగా శ్రీ భోగలింగంగారిని ఎన్నుకున్నారు.

వీరితో పోటీచేసిన జనమంచి కృష్ణమూర్తిగారికి 7 ఓట్లు రాగా, శ్రీ భోగలింగంగారికి 14 ఓట్లు వచ్చాయి.

75000 ల అంబర్ చరఖాల ఉత్పత్తి

1956-57 సంవత్సరాలలో జరిగినట్లు ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 17

అంబర్ చరఖా కమిటీ సిఫారసుల మేరకు వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 75,000 అంబర్ చరఖాలను ఉత్పత్తి చేయడానికి, భారత ప్రభుత్వం 3 కోట్ల 27 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

వైగా మొత్తంలో 20,60,000 రూపాయలు గ్రాంటు రూపంలోను, 46 లక్షల రూపాయలు ఋణ రూపంలోను వెంటనే యివ్వబడుతుంది. తర్వాత ఆ కార్యక్రమం అమలు జరుగుతున్న కొలదీ మిగతా మొత్తం యివ్వబడుతుంది.

ఈ కార్యక్రమం క్రింద 75,000 అంబర్ చరఖాలు ఉత్పత్తి చేయబడతాయి. మరొక 15 శిక్షణ కేంద్రాలు 100 పరిశ్రమాలయాలు నెలకొల్ప బడతాయి. 50 వర్క్‌షాపులు, 5 ప్రధాన ఉత్పత్తి కేంద్రాలు, 10 ఉప కేంద్రాలు కూడా నెలకొల్పబడతాయి. ఈ కార్యక్రమం అఖిల భారత ఖద్దరు, గ్రామ పరిశ్రమల సంస్థ వారు అమలు జరుపుతారు.

అనేక లక్షలమంది గీత పనివారికి నిరుద్యోగం

తెలంగాణాలో మద్యనిషేధం ఫలితంగా ఏర్పడే అదనపు దుష్ఫలితం

అఖిలాంధ్ర గీతకార్మిక మహాసభ ఆహ్వాన సంఘం ప్రకటన

ఖమ్మం, జూలై 17

తెలంగాణాలో మద్యపాన నిషేధం అమలు జేయుటద్వారా 38 లక్షల మంది గీత పనివారు నిరుద్యోగులవటమే గాక, తద్వారా ఏర్పడే రు. 9 కోట్ల నష్టాన్ని భర్తీచేసేందుకు ప్రభుత్వము ప్రజలపై విధించే అదనపు పన్నులు తెలంగాణా ప్రజల జీవితాన్ని దుర్భరం చేయగలవని అఖిలాంధ్ర గీత కార్మిక మహాసభ ఆహ్వాన సంఘం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది.

ప్రకటన వివరాలు:

ఎన్నికల అనంతరం మద్యపాన నిషేధం అమలుజరపాలని హైద్రాబాదు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ఆంధ్రలోని 24 లక్షల మంది మద్యపాన నిషేధంవల్ల నిరుద్యోగులై ఆకలిబాధలకు గురి అవుతున్నారు. పోలీసు నిర్బంధాలకు గురై జైళ్ళలో కుక్కబడుతున్నారు. నామమాత్రంగా తెరచిన నీరా, తాటి బెల్లం సొసైటీలవల్ల గీతపనివారికి జీవన భృతి గడుచుటలేదు. ఆంధ్ర ప్రభుత్వానికి రు. 9 కోట్ల ఆదాయం మద్యనిషేధంవల్ల తగ్గుటేకాక దీన్ని అమలు జరిపేందుకు రు. 3 కోట్లు అదనంగా ఖర్చు పెట్టవలసి వస్తోంది.

ఇలాంటి ఆధ్వాన్న పరిస్థితులు ఆంధ్ర ప్రాంతంలో కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నా తెలంగాణాలో మద్యనిషేధం ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం ఉవ్విళ్ళూరుతోంది. తెలంగాణాలోని 14 లక్షల గీత పనివారలను ఆకలిమంటలకుఆహుతి చేసేందుకు ప్రభుత్వం నిశ్చయించిందనుట అతిశయోక్తికాదు.

ఇటువంటి పరిస్థితులలో ఎనిమిది సంవత్సరములు నుండి మద్యనిషేధంవల్ల బాధపడుతున్న ఆంధ్రరాష్ట్ర గీత పనివారలు, మున్ముందు మద్యనిషేధదాడికి గురికానున్న తెలంగాణా గీత పనివారలు ఒక సంఘముగా ఏర్పడి మద్యనిషేధ రూపంలో అవతరించే నిరుద్యోగ మహమారిని తెలంగాణాలో ప్రవేశింపకుండా చూడాల్సిన బాధ్యత ఎంతేని వున్నది.

వరంగల్లులో ఆంధ్ర - తెలంగాణా గౌడ కాన్ఫరెన్సు పేరుతో ఆంధ్రలో మద్యనిషేధాన్ని ఆమోదించిన మంత్రి గౌతు లచ్చన్నగారు, హైద్రాబాదు రాష్ట్రంలో త్వరలో మద్యనిషేధం అమలు జరిపేందుకు సర్వప్రయత్నాలు చేస్తున్న మంత్రి రంగారెడ్డిగార్ల జోహుకుందార్లు గౌడజన సంఘ ప్రధాన ఆశయమునకు వ్యతిరేకంగా ప్రవర్తించి గీతపనివారల ప్రయోజనాలపై దాడిచేశారు. మద్యనిషేధం అఖిలషించు కొందరితో ఆంధ్ర-తెలంగాణా గీత కార్మిక సంఘాల విలీనీకరణకు అడ్ హాక్ కమిటీ నొకదానిని నియమించి పుర్వయ ప్రాంతాల 8కి లక్షల గీత పనివారల వ్యతిరేక కార్యక్రమం చేపట్టారు.

ఇటువంటి పరిస్థితిలో తెలంగాణములోని అన్ని జిల్లాల ప్రతినిధులు నూటయాభైమంది వరంగల్లులో సమావేశమై చేసిన తీర్మానం ప్రకారం సెప్టెంబరు మొదటి వారంలో ప్రథమ అఖిలాంధ్ర గీత పనివారల మహాసభ ఖమ్మంలో జరపాలని తీర్మానించాము.

యీ సమయంలో గీత పరిశ్రమపై ఆధారపడిన పనివారలు, చిన్నముస్తాజర్లు, పెద్దముస్తాజర్లు అనే తేడా లేకుండా సహాయపడవలసిన తరుణం వచ్చింది. అదేవిధంగా తెలంగాణాలోని అబ్కారిబిల్ల 9 కోట్ల రాబడి మద్యనిషేధంవల్ల తగ్గుటతో రైతాంగం, వ్యాపారులు, ప్రభుత్వోద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, విద్యాధికు లనకుండా అందరపై 9 కోట్ల ఆదాయమును వేరే రకమైన పన్నుల ద్వారా రాబట్టుకొనుటకు దాడిఆరంభమగు ననుటలో సందేహంలేదు. దేశం ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందనిదే మద్యనిషేధం సాధ్యము కాదని చాటిచెప్పుటకేకాక ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొనునట్లు చేయుటకు మహాసభ ఏర్పాటు చేయబడింది. ఇలాంటి సమయంలో ప్రజలందరి ఆర్థిక, నైతికసహకార మెంతేని అవసరమని అభిప్రాయపడుచున్నాము.

అందుచేత ఖమ్మం పట్టణంలో జరుగనున్న ప్రథమ అఖిలాంధ్ర గీత పనివారల మహాసభకు శక్తికొలది విరాళముల నొసంగి సహాయపడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఖమ్మంజిల్లా గీతకార్మిక ప్రతినిధుల తీర్మానం

ఈ నెల 13 వ తేదీన ఇచ్చట సమావేశమైన ఖమ్మంజిల్లా గీతకార్మిక ప్రతినిధులు అబ్కారి బకాయిలకు సంబంధించిన ఈ క్రింది ప్రధానమైన తీర్మానాన్ని గావిస్తూ, మర్రాజుపద్ధతిలో చేయాల్సిన కొన్ని మార్పులను ప్రభుత్వానికి సూచించారు.

(1) పన్నులు తగ్గించి, పాత బకాయిలు రద్దుచేసి, ఈ సంవత్సరం నుండి మర్రాజు పద్ధతిలో వసూలు చేయవలెను.

(2) ప్రభుత్వం యొక్క రాజకీయ పార్టీల యొక్క జోక్యం లేకుండా పూర్తి స్వేచ్ఛ లభించుగాక.

(3) రహస్య ఓటింగు ద్వారా కార్మికులు వారికిష్టమైన సంఘాన్ని ఎంచుకునే నిమిత్తం ఏర్పాట్లు చేయడం ద్వారా ఉన్న సంఘాల మధ్య విరోధాలను పరిష్కరించాలి.

ఈ సూత్రాలను ఆచరణలో అందరూ పాటించి నట్లయితే నిజమైన, పరిపూర్ణమైన ఐక్యత కార్మికోద్యమంలో సాధించవచ్చు. ఇతర కేంద్ర సంస్థలతో ఏవో పద్దుబాట్లు మాత్రం చేసుకుంటేచాలవు, అవి ఐక్యతకు అటంకాలుగాకూడ తయారవుతాయి.

వైసూత్రాలపై ఐక్యతకు ఎవరు పూనుకున్నా, హింద్ మజ్‌దూర్ సభ ఆహ్వానిస్తుంది.'

ఎ. ఐ. టి. యు. సి. ప్రకటన

హింద్ మజ్‌దూర్ సభ పైతీర్మానంలో పేర్కొన్న వాటిని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అంగీకరిస్తూ వాటిని ఆధారం చేసుకొని కార్మికోద్యమంలో ఐక్యతను నిర్మించడానికి కృషిచేయవలసిందిగా తనరాష్ట్ర కమిటీలను కోరుతున్నది. ఆ సూత్రాలను కార్మికులలో ప్రచారంలో పెట్టవలసిందిగా కూడ విజ్ఞప్తి చేస్తోంది.

బాండుంగ్ సూత్రాల ప్రాతిపదికపై ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధి

ఆసియా-ఆఫ్రికా మహిళలకు ప్రపంచమహిళా సమాఖ్య విజ్ఞప్తి

1956 సంవత్సరం ఏప్రిలు ఆఖరు వారంలో ప్రపంచ మహిళా సమాఖ్య కౌన్సిలు సమావేశం ఆసియాలో జరిగింది. ఆసియాలోని ఒక దేశంలో ఈ సమావేశం జరగడం, శతాబ్దాలుగా అణగారి పడివున్న ఆసియా స్త్రీల ఉద్యమాల స్థాయి కొక నిదర్శనగా తీసికోవచ్చును. గత కొద్ది సంవత్సరాలలోను ఈ ప్రాంతపు స్త్రీలలో కలిగిన జాగృతి, వారి జీవితాలలో వచ్చిన మార్పులు, వారు నాయకత్వం వహించి నడిపిన ఉద్యమాలు, చైనా మహిళల సాధించిన విజయాలు ప్రపంచ పురోభివృద్ధికి ఎక్కువగా తోడ్పడ్డాయి. ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలలోని మహిళలు వలస పరిపాలనకు వ్యతిరేకంగా దేశ విముక్తికై సాగించిన ప్రజా పోరాటాల్లో, ఇంకా సాగించుతున్న పోరాటాల్లో తమ పాత్రను కడు సామర్థ్యంతో నిర్వహించారు. దేశ విముక్తితోనే వారి హక్కుల సమస్యకూడ ముడిపడి వుందని గ్రహించారు. తల్లులుగా, భార్యలుగా పౌరులుగా వారు ఆశిస్తున్న సుఖమయ జీవితానికి మార్గం, దేశ స్వాతంత్ర్య మూలంగానే లభిస్తుందని వారు అర్థంచేసికోకలిగారు. పట్టుదలతో ముందడుగు వేస్తున్నారు.

ఈ పరిస్థితులలో ప్రపంచ మహిళా సమాఖ్య కౌన్సిల్ మీటింగు చైనాలోని పెకింగు మహానగరంలో జరిగింది. ఈ సమావేశం ఆసియా - ఆఫ్రికాదేశాలనుండి హాజరయిన ప్రతినిధులకు వారి అనుభవాలను, ఎదుర్కొనే సమస్యలను చర్చించుకునే అవకాశం కలిగించింది. వివిధ దేశాల మహిళలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకునే అవకాశాన్ని కలిగించింది. 48 దేశాలనుండి హాజరయిన 183 మంది ప్రతినిధులలో హెచ్చుమంది ఆసియా ఆఫ్రికా వాసులే. వీరిలో చాలామంది మొదటిసారిగా ప్రపంచ మహిళా సమాఖ్య సమావేశానికి హాజరయినవారున్నారు. ఈ సమావేశం రెండు రిపోర్టులను చర్చించింది. మొదటిది బిడ్డల భవిష్యత్తుకు, స్త్రీల హక్కులకు సంబంధించినది. రెండవది ఆసియా ఆఫ్రికా మహిళల ఉద్యమాలకు సంబంధించినది. ఈ రిపోర్టులమీద చర్చలు పూర్తయినాక ప్రపంచ మహిళా సమాఖ్య ఆసియా ఆఫ్రికా స్త్రీల కొక విజ్ఞప్తి చేసింది. అది ఈ క్రింది విధంగా ఉంది.

"అసంఖ్యాక స్త్రీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచ మహిళా సమాఖ్య కౌన్సిలు సమావేశం ఏప్రిలు ఆఖరి వారంలో పెకింగు (చైనా) లో జరిగింది. ఈ సభా వేదిక నుండి పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి, మీదేశాల్లోని నికృష్ట పరిస్థితులకు, అజ్ఞానానికి వ్యతిరేకంగా పట్టుదలతో అచంచల ధైర్యంతో పోరాటం సాగిస్తున్న మీకు మా అభివందనములు తెలియచేస్తున్నాం. వలస పాలనకి వ్యతిరేకంగా దేశస్వాతంత్ర్యం కొరకు మీ ప్రజలు సాగిస్తున్న పోరాటంలో మీరు మీ బాధ్యతలను నెరవేరుస్తున్నందుకు మా అభివందనములు తెలియ చేస్తున్నాం.

మీ సహకారంతో అనేక దేశాల ప్రజలు వలస పరిపాలననుండి విముక్తి చెంది స్వాతంత్ర్యం సంపాదించారు. ఆఫ్రికా ఆసియా ప్రాంతంలోని ఇంకా కొన్ని దేశాలు పరాధీనతలోనే వున్నాయి. ఆ దేశాలలోని మన సోదరీమణులు ఈ మీ విజయాలను చూసి ఉత్తేజితులౌతున్నారు. వారి దేశ స్వాతంత్ర్య సముపార్జనకు కంకణం కడుతున్నారు. వలస పరిపాలననుండి విముక్తి కొరకు జరుగుతున్న ప్రజాపోరాటాలలో భాగస్వాములుగా ముందంజ వేస్తున్న వీర సోదరీమణు లందరికీ మా అభివందనాలు తెలియ చేస్తున్నాం.

వలస పరిపాలననుండి విముక్తి సంపాదించిన ఆఫ్రికా ఆసియా ప్రాంతంలోని దేశాల ప్రజలు, వారు నూతనంగా సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడంలోనూ ఆర్థికంగా, వైజ్ఞానికంగా దేశాభివృద్ధి కొనసాగించుటకు దేశ వనరులను వినియోగించటంలో, నిమగ్నులై వున్నారు. ఆ ప్రాంతాల స్త్రీలు వారి ప్రజలకు పిల్లలకు సుఖమయమయిన భవిష్యత్తు నిర్మించుకోవాలనే ఆశయంలో ముందడుగు వేస్తున్నారు.

ఆఫ్రికా ఆసియా ప్రాంతంలో ఘోరపరాజయం నందిన వలసపరిపాలనాధికారులు ఈ స్వాతంత్ర్యాన్ని భంగపరచడానికి నూతన మార్గాల నవలంబిస్తున్నారు. ఈ ఆశయంతో జాతి మత విద్వేషాలను రగుల్కొల్పుతున్నారు. ప్రపంచయుద్ధ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. మిలిటరీ సంఘాలను ప్రజల నెత్తిమీద రుద్దుతున్నారు. మిలిటరీస్థావరాలను కొన్ని దేశాలలో ఏర్పాటుచేస్తున్నారు. ఆర్థిక రాజకీయ మిలిటరీమరణులతో కూడుకొన్న ఆర్థికసహాయాన్ని ఇతర దేశాలకు అందచేయాలనిచూస్తున్నారు. వినాశనకరమయిన అణు ఆయుధాల పరిశోధనలను ఆసియాలో సాగిస్తున్నారు. ఈ విధంగా ఈ మధ్యనే నెలకొల్పబడుతున్న శాంతి వాతావరణం ఈ ప్రయత్నాలన్నిటివలనా దెబ్బతినే అవకాశముంది.

ప్రపంచ మహిళల ఆశయాలన్నీ శాంతి వాతావరణంలోనే సాధించే సాధ్యమవుతుంది. అన్ని ప్రాంతాలలోని స్త్రీలు దురాక్రమణ సంఘాలను వ్యతిరేకిస్తారు. బాగ్దాదు, ఆగ్నేయాసియా సంఘాలకు వ్యతిరేకంగా ఆసియా స్త్రీలు సాగిస్తున్న ఉద్యమాలు శాంతి స్థాపనకు వారు పడుతున్న ఆందోళన తెలియచేస్తుంది. హిరోషిమా, నాగసాకీలలో జరిగిన ఘోరాలు మరి జరుగకూడదనే వారి ఆక్రందన శాంతి కొరకు వారితపనను చాటుతోంది. జాతియత నివక్షతలకు వ్యతిరేకంగా మీరు సలిపే పోరాటాన్ని ప్రపంచ మహిళలందరూ బలపరుస్తారు. మీరు చేపట్టిన ఈ కార్యక్రమాలన్నీ, మీ భావిని నిర్ణయించే అధికారాన్ని పరాయిదేశస్థుల హస్తాలలో మీ దండుబోటంతేదని చాటుతున్నాయి.

అందుచేత శాంతియుత సహజీవనం మీద ఆధారపడిన బాండుంగ్ సూత్రాలను స్త్రీలందరూ ఆమోదిస్తారు. మనం చేపట్టిన కార్యక్రమం గురుతర బాధ్యతతో కూడుకొన్నది. బాండుంగ్ సమావేశపు పదసూత్రాలు మన పోరాటమార్గాన్ని సుగమం చేస్తాయి. ఈ సూత్రాల నాధారంగా జేసికొని స్వాతంత్ర్యం సంపాదించుకోగలం. దాన్ని రక్షించుకోగలం. ఆర్థిక, సాంఘిక అభివృద్ధిని సాధించగలం. శాంతియుతంగా అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుటకు అవకాశాలను హెచ్చుచేయగలుగుతాము. ప్రపంచాన్ని మరో యుద్ధప్రమాదంనుంచి తప్పించే అవకాశాలను ఇనుమడింపచేయగలం.

ఆసియా ఆఫ్రికాదేశాలలోని సోదరీమణులారా! మీ న్యాయమైన కోర్కెలను బలపరుస్తూ ప్రపంచ మహిళ లందరూ మీ అండనున్నారు. మీరు అనేక విజయాలను సాధించారు. ఇంకా సాధించబోతున్నారు. పాలాల్లో, ఫ్యాక్టరీల్లో, ఆఫీసుల్లో, గృహిణులుగా, డాక్టర్లుగా, నర్సులుగా, క్లర్కులుగా మీ శక్తిసామర్థ్యాలను నిరూపించుకొన్నారు. ఇంకా శక్తివంతముగా మీరు ముందుకు పోగలరు. మనమంతా ఒకే ఆశయంతో కలిసి ఉన్నామనే విషయం గుర్తించుకోండి.

ఈ సభా వేదిక నుండి పిల్లల భవిష్యత్తుకు, స్త్రీల హక్కుల రక్షణకు, శాంతి స్థాపనకు పాటుబడే స్త్రీలందరూ సంఘటిత పడాలని మేము కోరుతున్నాము. బాండుంగ్ సూత్రాల అమలుకు మీరందరూ ప్రయత్నించవలెనని మేము కోరుతున్నాము. ప్రపంచ మహిళలందరి మధ్య స్నేహ సుహృద్భావాలను పెంపొందించేందుకు మీరు కృషి చేయాలని కోరుచున్నాము.

ఐక్యతతో ముందడుగు వేయండి! ఉజ్వల భవిష్యత్తు మనదే!

కోవూరు

నెల్లూరుజిల్లా కోవూరుపట్టణంలో కమ్యూనిస్టుపార్టీ అభిమాని ఒకరు తమ వివాహసందర్భంలో పార్టీ నిధికి రు. 5/- ఇచ్చారు.

ట్రేడ్‌యూనియన్ ఐక్యతపై హింద్‌మజ్దూర్‌సభ తీర్మానం

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు హర్ష ప్రకటన

ఢిల్లీ, జూలై 15

ట్రేడ్‌యూనియన్ ఐక్యతగురించి హింద్‌మజ్దూర్‌సభ ఇటీవలచేసిన తీర్మానాన్ని హర్షిస్తూ అట్టి ఐక్యత ఏర్పాటు చేయడానికి అధీనసంఘాలు కృషి చేయాలని సూచిస్తూ అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఒక ప్రకటన చేసింది. ప్రకటన ఈ విధంగా ఉంది.

"ఈ మధ్య జరిగిన హింద్ మజ్‌దూర్ సభ కార్యవర్గ సమావేశంలో ట్రేడుయూనియన్ ఐక్యతను గురించి ఒక తీర్మానం ఆమోదించబడింది. ఆ తీర్మానంలో పేదు భారతదేశంలో కార్మికోద్యమంలో ఐక్యత వెంటనే సాధించవలసిన అత్యవసరసమస్య అని, అట్టి ఐక్యతే కార్మికుల యొక్క పరిస్థితులను బాగుచేయడానికి, వారికి గౌరవప్రదమైన స్థానం కలుగజేయడానికి, జాతిపునర్నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించడానికి అవకాశం లభింపజేస్తుందని పేర్కొన్నారు. ఆ తీర్మానంలో ఇంకా ఈ క్రింది విధంగా కూడా వివరించబడింది.

'ట్రేడు యూనియన్ ఐక్యత సాధించడానికి గతంలో జరిగిన ప్రయత్నాలు విఫలమైనాయి. ఈ రోజుకు కూడ కేంద్ర సంస్థలమధ్య ప్రతికూల భావం, అనుమానాలు వున్నాయి. ఐనప్పటికీ మన గమ్యంవైపుకు సాగటానికి కొన్ని కష్టాలకు లోనైనప్పటికీ ప్రయత్నం చేయవలసి వుంది.

గత చరిత్ర తిరిగి జరగకుండా ఈ సంస్థలమధ్య సజీవమైన శాశ్వతమైన ఐక్యత నెలకొనడానికి ప్రాథమిక సూత్రాలకు సంబంధించిన కొన్ని న్యాయసమ్మతమైన హామీలు అంగీకరించడం కేంద్రసంస్థలయొక్క విధియై యున్నది.

ఆ సూత్రాలను ఏ పరిస్థితులలోను ఉల్లంఘించకూడదు. అవి: ఐక్య కేంద్రసంస్థలయొక్క, వాటిఅనుబంధ సంఘాల యొక్క ఆంతరంగిక పని విధానంలోను, వాటి కార్యకలాపాలలోను పూర్తి ప్రజాస్వామ్య పద్ధతులను అంగీకరించి వాటికి కట్టుబడి (1) ప్రభుత్వం యొక్క రాజకీయ పార్టీల యొక్క జోక్యం లేకుండా పూర్తి స్వేచ్ఛ లభిగియుండాలి. (3) రహస్య ఓటింగు ద్వారా కార్మికులు వారికిష్టమైన సంఘాన్ని ఎంచుకునే నిమిత్తం ఏర్పాట్లు చేయడం ద్వారా ఉన్న సంఘాల మధ్య విరోధాలను పరిష్కరించాలి.

— పాటించవలసిన పద్ధతి రద్దు పరచాలి.

— పాటల సమయంలో గీత కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొనే అవకాశం యివ్వాలి.

— బజారు ధర ప్రకారం భూములకు ధరకట్టి మోతుబరీ సదాఖతు లివ్వాలి.

— అప్తి లేనిచో 4 నెలల నగదు డిపాజిటు కట్టినవారికి పాట యివ్వవచ్చని ప్రభుత్వం నియమించిన అబ్కారీ సలహా సంఘం సూచించింది. ఈసూచనను వెంటనే అమలు పరచాలి.

— తాలూకా కేంద్రాల్లోనే మర్రాజు జరిపించాలి.

— ప్రస్తుతం అమలులో వున్న మర్రాజు పద్ధతిలో యీ క్రింది మార్పులు చేయటం అవసరం.

— ఇప్పటున్న గ్రూపుపద్ధతిని ఎత్తివేసి ఏగ్రామానికా గ్రామంలో పాటపెట్టి స్థానిక గీతపనివారలకే అవకాశమివ్వాలి.

— హోటాటిలేట్ పద్ధతి రద్దు పరచాలి.

— పాటల సమయంలో గీత కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొనే అవకాశం యివ్వాలి.

— బజారు ధర ప్రకారం భూములకు ధరకట్టి మోతుబరీ సదాఖతు లివ్వాలి.

— అప్తి లేనిచో 4 నెలల నగదు డిపాజిటు కట్టినవారికి పాట యివ్వవచ్చని ప్రభుత్వం నియమించిన అబ్కారీ సలహా సంఘం సూచించింది. ఈసూచనను వెంటనే అమలు పరచాలి.

— తాలూకా కేంద్రాల్లోనే మర్రాజు జరిపించాలి.

గైడెడ్ విమానాలు నడపడంలో శిక్షణ

న్యూఢిల్లీ, జూలై 17

జాతీయ సైనిక విద్యార్థిదళ వైమానిక శాఖకు చెందిన సీనియర్ విద్యార్థులకు గ్లయిడర్ విమానాలు నడపడంలో శిక్షణ కరపబడుతుంది. గత సంవత్సరం అక్టోబరులో కాన్పూరులో ఈ శిక్షణ తరగతులకు ప్రారంభోత్సవం జరపబడింది.

నాగపూర్, పాట్నా, ఢిల్లీ, తాంబరం (మద్రాసు)లలో కూడా వైమాన

మైనర్ల సంరక్షకుల బిల్లుకు ఆమోదం

లోక్‌సభలో బిల్లును సమర్థిస్తూ శ్రీమతి రేణూచక్రవర్తి ఉపన్యాసం

న్యూఢిల్లీ, జూలై 17

నేడు లోక్‌సభ అయిదున్నర గంటలు చర్చించిన అనంతరం హిందూ మైనారిటీ, గార్డియన్‌షిప్ బిల్లును ఏనో కొద్దిపాటి మార్పులతో ఆమోదించింది.

హిందువులలో మైనర్లకు తల్లి దండ్రులే సహజమైన సంరక్షకులు అని ఈ బిల్లు గుర్తిస్తూంది. మైనర్ల ఆస్తిని సంరక్షకులైన ఖర్చు చేయ్యరాదని బిల్లు నిషేధిస్తూంది.

దీనిని జనసంఘ, రామరాజ్య పరిషత్సభ్యులు ముఖ్యంగా వ్యతిరేకించారు. కాంగ్రెసు సభ్యుడు రాజూర్దాన్ భార్గవాకూడ వ్యతిరేకించిన వారిలో వున్నారు.

కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూ చక్రవర్తి, జయశ్రీరాజే (కాంగ్రెసు)లు ఈ బిల్లు అభ్యుదయకరమైనదని సమర్థించారు.

శ్రీమతి రేణూ చక్రవర్తి తన పదిహేను నిముషాల వుపన్యాసంలో హిందూకోడ్ సవరణ చట్టాలలో గమనించవలసినవంటూ అయిదు విషయాలను ఇట్లా వివరించారు:

"చిన్న బిడ్డలు తల్లి సంరక్షణలోనే వుండాలి. పదహారు, పదిహేడేళ్ళ మగవానిని తల్లి అదుపుచెయ్యలేదు. పద్ధానేళ్ళు వచ్చేవరకు పిల్లలకు తల్లి సంరక్షకురాలుగా వుండాలనే సవరణ నా కంగీకారమే.

"పెళ్ళియైన మైనరు బాలికకు తండ్రి, భర్త గార్డియన్లుగా వుండాలి. పిల్ల కోరితే తండ్రి ఒక్కడే గార్డియన్‌గా వుంటాడు.

"మకం మార్చుకొన్న మనిషి తన సంరక్షణలో వున్న పిల్లల మీద ప్రేమాభిమానాలు చూపలేడనే భావం ఎలా కలిగింది? రక్త సంబంధాలు మతాభేదాల్ని అధిగమిస్తాయి. పైగా మతసంబంధాల కంటకంతకు దూరం అవుతున్న మనదేశపు చట్టాలలో ఇటువంటి క్లాజులుండడం పరిహాస్యమౌతాయి.

"మరో విషయం. చరాస్తిని కోర్టు అనుమతి ఆక్కర లేకుండా మైనర్ల కోసం ఖర్చుచేయడానికి అనుమతిస్తే బాగుంటుంది. ఇంక ఆఖరున, తండ్రి మళ్ళీ పెళ్ళిచేసుకొన్న సందర్భంలో, పిల్లలు పదేళ్ళు వయస్సు వచ్చినాక వారు తమ సంరక్షకులను నిర్ణయించుకొనే అవకాశం కలిగించాలి."

వివాహితయై, భర్తను కోల్పోయిన మైనర్ బాలికకు ఆమె భర్త బంధువులుగాక తల్లిదండ్రులే గార్డియన్లుగా వుండాలని ప్ర. సో. పార్టీ సభ్యుడు శ్రీ కె. ఎస్. రాఘవాచారి సూచించారు.

చర్చకు సమాధానం ఇస్తూ న్యాయ వ్యవహారాల మంత్రి శ్రీ పటాస్కర్ ఇది హిందూమతానికి విరుద్ధమైన బిల్లు కాదనీ, మైనర్ల ఆస్తి పాక్కుల్ని కాపాడడానికి మాత్రమే ఇది వుద్దేశించబడిందనీ అన్నారు.

స్పీకర్ రూలింగ్

ఈ బిల్లుపై చర్చ జరుగుతున్న సందర్భంలో ప్ర. సో. పార్టీ సభ్యులు శ్రీ కె. ఎస్. రాఘవాచారి కొన్ని ప్రధానమైన మార్పులు జరగాలంటూ సూచించినప్పుడు కాంగ్రెసు సభ్యుడు శ్రీ యు. ఎస్. బర్మన్ సెలక్టు కమిటీ సూచనలకు భిన్నంగా మాట్లాడే హక్కు శ్రీ రాఘవాచారికి లేదన్నారు. శ్రీ ఆచార్య సెలక్టుకమిటీలో సభ్యుడు. కమిటీ నివేదికకు భిన్నమైన అభిప్రాయం తమకున్నట్లు డిసెంట్ నోట్ వ్రాయలేదు. కాబట్టి ఆయనలో మార్పులు సూచించే హక్కు లేదని శ్రీ బర్మన్ అన్నారు.

దానిమీద స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ తమ రూలింగ్‌నిస్తూ సెలెక్టుకమిటీ సభ్యులు డిసెంట్ తెలిపి వుండకపోతే కమిటీ నివేదికను సమర్థిస్తున్నట్లే భావించాలనీ, సభలో నివేదికకు విరుద్ధంగా మాట్లాడడం సరికాదనీ అన్నారు. అయితే కమిటీ నివేదికలోని విషయాలను విశదపరచే చిన్న చిన్న సవరణలు లేవడానికి అభ్యంతరం లేదన్నారు. బిల్లును సభవారు ఆమోదించారు.

నెల రోజులనుంచి ప్రయాణాలకు అనువుగాలేని కోహిమా-మావోరోడ్డు మీద అవరోధాలు తొలగించబడ్డాయి

ప్రభుత్వ భీమా సౌకర్యాల అభివృద్ధి

రోగపడిన కార్మికులకు అధికకాలం సెలవు

న్యూఢిల్లీ, జూలై 17

ప్రభుత్వ భీమాప్రణాళిక క్రింద భీమా అయిన కార్మికు లెవ్వరైనా క్షయతో బాధపడుతున్నప్పుడు వారికి కలిగించే సౌకర్యాలను అధికం చేసినట్లు నేడు లోక్‌సభలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కంటూభాయి దేశాయి తెలిపారు.

ఏడన్నా ఫ్యాక్టరీలో వరసగా రెండేళ్ళుపనిచేసిన అతనికి క్షయరోగం వస్తేతీతమీద 56 రోజులు సెలవు ఇది వరకుండేది. ఇప్పుడు మూడుమాసాల జీతంతో మరో 13 వారాలు సెలవు అనుభవించగలడు.

అదే, మూడేళ్ళు వరసన పనిచేసిన అతడు జబ్బుపడితే అతనికి మరో ఏడాదిపాటు ఉచిత వైద్యసహాయం లభిస్తుంది.

ఈ సౌకర్యాలు జూన్ 1 వ తేదీ నుంచే అమలుజరుగుతున్నట్లు శ్రీ దేశాయి అన్నారు.

నెహ్రూ-టిటో-నాజర్ చర్చలకు సన్నాహాలు

బెల్‌గ్రేడ్, జూలై 17

భారత ప్రధాని నెహ్రూ రేపు పాలస్‌నుండి యుగోస్లావియా వస్తున్నారు. అయనా, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో, ఈజిప్టు అధ్యక్షుడు కర్నల్ నాజర్ ముగ్గురూ కలిసి టిటో విశ్రాంతి స్థావరమయిన బ్రియోనీ దీవిలో ముఖ్యమైన సంప్రతింపులు ప్రారంభిస్తారు.

ప్రస్తుతం యుగోస్లావియాలో పర్యటిస్తున్న కర్నల్ నాజర్ బ్రేడ్ నగరం నుండి ఈవేళ బ్రియోనీ దీవికి బయలు దేరారు.

యుగోస్లావియాలో సాధించిన పారిశ్రామిక అభివృద్ధినిచూచి తాను ఎంతో ముగ్ధుడ నయానని కర్నల్ నాజర్ యుగోస్లావియా రేడియోకి ఒక ప్రకటన ఇచ్చారు.

ఉభయదేశాల శ్రేయస్సు కోసమే కాకుండా, ప్రపంచం అంతటి ప్రయోజనాలకోసం యుగోస్లావియా ఈజిప్టు పరస్పరసంబంధాల అభివృద్ధిని యుగోస్లావ్ ప్రజలు ఎంతగా ఆశించారో, తాను వెళ్ళిన ప్రతి చోటా ఆప్యాయతతో తనకిచ్చిన స్వాగతాలనుబట్టి స్పష్టమవుతూందని నాజర్ ఈప్రకటనలో తెలిపారు.

అమెరికాలో ఉక్కు కార్మికుల సమ్మె

పిట్స్‌బర్గ్, జూలై 16

గత కొలది రోజులుగా అమెరికాలో కొన సాగుతున్న ఉక్కు కార్మికుల సమ్మెను అంతంచేసేందుకు కార్మికుల ప్రతినిధులు, యజమానుల ప్రతినిధుల మధ్య నేడు జరిగిన సంప్రతింపులు భగ్నమై పోయాయి.

వారు తిరిగి బుధవారంనాడు సమావేశ మవుతారు.

ఫ్రెంచిప్రభుత్వ నాయకులతో ప్రధానినెహ్రూ సంప్రతింపులు

భారత ప్రభుత్వ విధానాలకు ఫ్రెంచి పత్రికల ప్రశంసలు

పారిస్, జూలై 17

ప్రధాని నెహ్రూ ఈవేళ హాంబర్గ్ నుండి విమానంలో పారిస్ చేరుకున్నారు. వారిక్కడ 24 గంటలు మాత్రమే ఉంటారు. ఈ 24 గంటల్లోనూ ఫ్రెంచి ప్రభుత్వ నాయకులతో ముఖ్యమయిన చర్చలు జరుపుతారు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినే ఫ్రెంచి ప్రభుత్వం తరఫున నెహ్రూకు స్వాగతమిచ్చారు.

విమానంలోనుంచి నెహ్రూ కిందికి దిగగానే ఫ్రెంచి విమానశాఖ బ్యాండు దళం భారత, ఫ్రెంచి జాతీయ గీతాలను వాయించింది.

ఈ కార్యక్రమమంతా పూర్తి అయినతరువాత చాల వేగంగాపోయే కారులో నెహ్రూను పారిస్‌లోని భారత రాయబారి భవనానికి తీసుకు వెళ్ళారు.

ఆ తరువాత కొద్దిసేపటికి నెహ్రూ యుద్ధంలో చనిపోయిన ఫ్రెంచి సైనికుల స్మారక చిహ్నంవద్ద పుష్పాంజలి సమర్పించారు.

మంత్రులతో చర్చలు

అక్కడనుండి నెహ్రూ ఫ్రెంచి విదేశాంగ కార్యాలయానికి వెళ్ళారు. ప్రజలు గుంపులు గుంపులుగా చేరి హర్షధ్వానాలతో నెహ్రూను సన్మానించారు.

విదేశాంగమంత్రి పినేతో కొద్దిసేపు మాట్లాడిన తరువాత నెహ్రూ ఫ్రెంచి ప్రధాని గైమోలేని ఆయన ఇంటివద్ద కలుసుకున్నారు. ఒక పావు గంటసేపు మాట్లాడుకున్న తరువాత ప్రధాన మంత్రులిద్దరూ కలిసి పారిస్ పొలిమేరల్లో వున్న ఒక హోటలుకు విందుకు వెళ్ళారు.

ఫ్రెంచి ప్రధాని మోలేతోపాటు విదేశాంగమంత్రి పినే, విదేశాంగ శాఖలోని ఒక మంత్రి మారిస్ ఫారే, మొరాక్కో, ట్యునీషియా వ్యవహారాల కార్యదర్శి ఆలన్ శావరీ కూడా ఈ విందులో పాల్గొన్నారు.

నెహ్రూతో పాటు, భారత విదేశాంగశాఖ కార్యదర్శి యస్. ఆర్. పిళ్ళై, పారిస్‌లోని భారత రాయబారి సర్దార్ మాలిక్‌లు విందులో పాల్గొన్నారు.

అల్జీరియాలో తక్షణంయుద్ధవిరమణ జరగాలనీ, శాంతియుతంగానూ, ముఖాముఖి సంప్రతింపుల ద్వారానూ ఫ్రెంచి ప్రభుత్వం అల్జీరియా సమస్యను పరిష్కరించాలనీ నెహ్రూ ఖచ్చితంగా చెప్పారనీ అనుకుంటున్నారు.

కాని, విలేఖరుల ప్రశ్నలకు ప్రధాని లిద్దరూ ఏలాంటి జవాబును చెప్ప నిరాకరించారు.

పత్రికల ప్రశంస

"పాశ్చాత్య నాగరికత వెలుపల వున్న దేశాల్లో ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతూ, సాంప్రదాయక జీవన పద్ధతులు తారుమారు అవుతూన్న రోజుల్లో కూడా ఔదార్యం కనబడడం అరుదు. కాంగ్రెసూ, ప్రధాని నెహ్రూల పుణ్యమాఅంటూ భారత దేశం ఇటువంటి అరుదయిన దేశాల్లో ఒకటిగా కనబడుతూంది," అని ఫ్రెంచి కన్సర్వేటివ్ పత్రిక ఫిగారో ఈవేళ సంపాదకీయం రాసింది.

ఇంకా ఇలా అన్నది:

"భారత దేశపు రెండవ పంచవర్ష ప్రణాళిక బయాపజయాలపై ఆసియా ఖండపు స్వాతంత్ర్యం కొంతవరకు ఆధారపడి ఉంటుంది.

"ప్రధాని నెహ్రూ అభిప్రాయాలన్నిటినీ హర్షిస్తున్నా లేకపోయినా ఫ్రెంచి ప్రజలందరూ నేడాయనకు స్వాగతమిస్తున్నారు. ఇక మహత్తరమైన మిత్రత జ్యాతి కాయన అధిపతి. ఆయనలో భారతీయ మేధాశక్తీ పాశ్చాత్య సంస్కృతీ మిళితమై ఉన్నాయి. బాధ్యతల ఒత్తిడితో ఉపద్ద మొక్కపోయుండా ఉన్న అరుదయిన ప్రభుత్వాధిపతులలో ఆయన ఒకరు."

హాంబర్గ్‌నుండి బయలుదేరేముందు ప్రధాని నెహ్రూ ఒక పత్రికాగోష్ఠి జరిపారు.

భారతదేశపు రెండవ పంచవర్ష ప్రణాళికను క్షుణ్ణంగా పరిశీలించేందుకూ, ఆ అభివృద్ధి పథకాలకు తాను సలా సహాయపడగల కలదో నిర్ణయించుకోడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తనకు వాగ్దానం చేసిందని నెహ్రూ తెలిపారు.

సోవియట్ సాగిస్తున్న "ఆర్థిక దండయాత్ర"ను గురించి మీ అభిప్రాయం మేమిటని ఒక విలేఖరి ప్రశ్నించాడు.

రాజకీయంగా అన్ని దేశాలతోనూ స్నేహంగా ఉండేందుకే మేము ప్రయత్నిస్తున్నాము. ఇది మాకు మంచిది మాత్రమే కాదు; అవసరం కూడాను. ఆర్థిక సంబంధాల విషయంలో కూడా ఇంతే. అన్ని దేశాలతోనూ వ్యవహారాలు పెట్టుకోడానికీ, ప్రతి విషయాన్నీ దాని మంచిచెడ్డలను బట్టి ఆలోచించేందుకూ మేముసిద్ధంగా ఉన్నాము" అని నెహ్రూ బదులు చెప్పారు.

భారత దేశంలో ఉక్కు ఫ్యాక్టరీ కోసమూ ఇతర పారిశ్రామికనిర్మాణం కోసమూ సోవియట్ నుండి రావలసిన సరుకును రవాణాచేసే సందర్భంలో సగభాగం సోవియట్ నావల్లోనూ, సగం భారతీయ నావల్లోనూ రవాణా చేయడానికి ఒప్పందం కుదరడం స్వేచ్ఛా వ్యాపారసూత్రాలకు భంగకరంగా తనకు కనబడడంలేదని ఆయన వివరించారు.

భారతీయ మార్కెట్టు నిరంతరం విస్తరిస్తూ ఉంటుందని తాను అనుకుంటున్నాననీ, అవిధంగా ఎగుమతి దిగుమతుల అవకాశాలు బ్రహ్మాండంగా పెరగగలవనీ ఆయన అన్నారు.

సోవియట్ అందజేసే ఆర్థిక సహకారం తమ అభివృద్ధికి ఉపకరించేటట్లయితే పడమటి ఆసియా దేశాలు దాని నెందుకు స్వీకరించ కూడదో తనకు తెలియదని ఆయన అన్నారు. అటువంటి సహకారాన్ని ఆదేశాలు స్వీకరిస్తున్నాయంటే అది సహజమే అన్నారు.

దేశంలో ఆహార పరిస్థితి: ధరల పెరుగుదల

***

లోక్‌సభలో ప్రశ్నలపరంపర

న్యూఢిల్లీ, జూలై 17

ఆహార పదార్థాల విషయంలోనున దేశం స్వయంసమృద్ధిగా వున్నదీ లేనిదీ చెప్పడం కష్టమని నేడు లోక్‌సభలో వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానం చెపుతూ, ఆహార, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ అన్నారు.

దేశంలో ఆహార పరిస్థితిని గురించీ, ఆహార ధాన్యాల ధరల పెరుగుదలను గురించీ నేడు సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించారు.

ఆహారం విషయంలో నేడు మన దేశం స్వయం సమృద్ధిగా వుండటానికి తోడ్పడిన శక్తులే మరొకవాడు అందుకు వ్యతిరేకంగా పనిచేయవచ్చునని శ్రీ జైయిన్ అన్నారు.

తన సమాధానాన్ని విపులీకరించవలసిందిగా కోరగా ఆయన యిలా చెప్పారు:

మన దేశంలో జనాభా త్వరితగతిని పెరుగుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా పెరుగుతున్నది. కాని లోటుబడ్జెటు విధానం మూలంగానూ, కరెన్సీనోట్లను హెచ్చుగా అచ్చువేయడంవల్లనూ మన దేశంలో నూటికి 70 మందిగా వున్న కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు చేతిలో కొద్దిగా డబ్బు ఆడటం ప్రారంభం కాగానే మరికొంత ఆహారంకోసం ఖర్చుపెట్టడానికి సమాజంగా వారు పూనుకొంటున్నారు.

ఆహారపదార్థాల దిగుమతి

ఒక ఉపప్రశ్నకు ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ యస్. వి. కృష్ణప్ప సమాధానం చెపుతూ దేశంలో 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను రిజర్వుగా వుంచాలని నిర్ణయించుకొన్న ఫలితంగా ఆహారధాన్యాలను విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్నామన్నారు. సోవియట్ రష్యా, చైనాలు కూడా తాము ఆహార పదార్థాలను ఎగుమతి చేస్తున్నప్పటికీ దిగుమతి కూడా చేసుకొంటున్నాయని చెప్పారు. ఏఒక్కదశలోనైనా భారత దేశం ఆహారం విషయంలో స్వయం సమృద్ధిగా, లేక దాదాపు స్వయం సమృద్ధిగా వున్నదని చెప్పడం కష్టమన్నారు. ఒక సంవత్సరం బియ్యాన్ని ఎగుమతి చేయవచ్చు మరొక సంవత్సరం దిగుమతి చేసుకోవలసిన అవసరం రావచ్చునని ఆయనన్నారు.

ఆహార ధాన్యాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిన ప్రమాద పరిస్థితి మనదేశానికి లేకుండా చేసేందుకు ఏమి చర్యలను తీసుకొంటున్నారని ప్రొఫెసర్ ముఖర్జీ ప్రశ్నించగా శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ యిలా సమాధానం చెప్పారు:

మనదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధ్యమైనంత త్వరగా పెంచేందుకు ఇటీవల ముస్సోరిలో జరిగిన రాష్ట్ర ఆహారమంత్రుల సమావేశం కొన్నినిర్ణయాలను తీసుకొన్నది. బాగా ఆలోచించిన తరువాత ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాలను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో యింకా పెంచడానికి నిర్ణయించాం. అయినప్పటికీ ఆహారకొరత ప్రమాదాన్నుండి జాగ్రత్త పడేందుకు ద్వితీయ ప్రణాళికా కాలంలో కూడా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాలని నిశ్చయించాము

పశ్చిమ బెంగాల్‌లో ధరల పెరుగుదల

పశ్చిమ బెంగాల్‌లోని 24 పరగణాలలో ఆహారధరలు విపరీతంగా పెరుగుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి శ్రీమతి రేణూ చక్రవర్తి తీసుకొని వస్తూ చౌకడిపోలు స్థాపించడం మినహా వేరే ఇంకా ఏమైనా చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్నదా అని ప్రశ్నించారు.

ఆ చౌకడిపోలు కూడా పట్టణాల్లో అక్కడక్కడ వున్నాయనీ, గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు లేవనే చెప్పవచ్చునని కూడా ఆమె చెప్పారు.

మంత్రి శ్రీ కృష్ణప్ప ఆమె ప్రశ్నకు సమాధానం చెపుతూ కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కావలసినంత బియ్యాన్ని సరఫరా చేసిందనీ, ఇప్పటికీ దాదాపు బియ్యం చౌకడిపోలను ఏర్పాటు చేసిందనీ, ఇంకా అవసరమైతే మరి కొన్నింటిని కూడా ఏర్పాటు చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చినదని చెప్పారు.

శ్రీమతి చక్రవర్తి: మణుగు 16 రూపాయల ధరకు తగ్గుతుందని మంత్రి మొన్న చెప్పారు. కాని పశ్చిమ బెంగాల్‌లో ధరలు పెరుగుతున్నాయి. మణుకు 20 నుండి 24 రూపాయల వరకూ అమ్ముతున్నారు. మణుకుధర 16 రూపాయలకు తగ్గేందుకు కేంద్ర ప్రభుత్వం ఏమి చర్యలను తీసుకొంటున్నది?

శ్రీ కృష్ణప్ప: పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎన్ని టన్నుల బియ్యం కావాలంటే అన్ని టన్నులను సరఫరా చేయడానికి కేంద్రం సంసిద్ధంగా వుంది. రెండు రోజుల క్రిందటనే 24 పరగణాలలో నేను పర్యటించాను. అక్కడ గ్రామాల్లో ఆహార నిల్వలు బాగానే వున్నాయి. చౌకడిపోల్లో కూడా బియ్యం బాగానే వుంది. కేజీ అర్ధరూపాయి చొప్పున అమ్ముతున్నారు.

శ్రీ యస్. వి. చౌదరి: వర్తకులనుండి దొంగనిల్వలను బయటకు లాగించేందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రత్యేక అధికారాలను కోరిందనీ, కేంద్రప్రభుత్వం అందుకు నిరాకరించినదన్న వార్త నిజమేనా?

అజిత్‌ప్రసాద్ జైయిన్: వర్తకుల నుండినిల్వలను నిర్బంధంగా బయటకు లాగవలసిన అవసరంలేదు. మార్కెట్టులోకి బియ్యాన్ని తెప్పించేందుకు ఇతర మార్గాలున్నాయి. మణుగు 16 రూపాయల చొప్పున ప్రభుత్వమే మార్కెట్టులో విడుదలచేస్తే దొంగ నిల్వలు బయటకువచ్చి తీరుతాయి.

శ్రీ కేలప్పన్: చౌకడిపోలు స్థాపించినంతమాత్రాన ధరలుతగ్గవనేది మా అనుభవం.

శ్రీ కృష్ణప్ప: బహుశా కేలప్పన్ మలబార్ అనుభవాన్నిదృష్టిలో వుంచుకొని మాట్లాడుతున్నారని అనుకొంటున్నాను. మలబార్, బెంగాల్‌లలో సాధారణంగా ధరలు పెరిగే స్వభావం వుంది. ఎందువల్లనంటే; రాకపోకల సౌకర్యాలు లేనందున ఉత్పత్తి చేసిన రైతులు తమ పంటను మార్కెట్టులోకి తీసుకొని రాలేరు. వర్షాలు తగ్గిన తరువాత ధరలు మామూలుగా తగ్గిపోతాయి. మలబార్‌లోకూడా చౌకడిపోలను తెరవడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగావుంది.

ప్రొఫెసర్ హీరెన్ ముఖర్జీ అడిగిన మరొక ప్రశ్నకు మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైయిన్ సమాధానంచెపుతూ దొంగ నిల్వలను అరికట్టేందుకు ఒక చర్యగా రిజర్వుకు బ్యాం ధాన్యం హామీపై రుణాలిస్తకూడదని నిశ్చయించినదని చెప్పారు.

ఆల్జీరియాలో భీషణ పోరాటం

అల్జీర్స్, జూలై 17

నిన్న పగలంతాజరిగిన పోరాటంలో ఫ్రెంచి సైనికులు 68 గురు జాతీయవాదులను కాల్చి చంపగలిగారని ఫ్రెంచి సైనికవర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు. ఆ పోరాటంలో 14 మంది ఫ్రెంచి సైనికులు కూడా మరణించారని ఆ వర్గాలవారు చెప్పుతున్నారు.

మొరాక్కో సరిహద్దుకు 18 మైళ్ళ దూరంలో ఈ సంఘటనల సమరం జరిగింది.

రష్యా - జపాను శాంతిసంప్రతింపులు

మాస్కోలో కొద్దిరోజుల్లో తిరిగి ప్రారంభం

టోకియో, జూలై 17

సోవియట్, జపాను దేశాలమధ్య శాంతి ఒడంబడికకై సంప్రతింపులు ఈనెలలోనే తిరిగి ప్రారంభమవుతాయని నేడిక్కడ అధికార ప్రకటన జరిగింది.

ఈ సంప్రతింపులు మాస్కోలో జరగాలని కూడా నిర్ణయమయిందనీ, జపాను ప్రతినిధివర్గం జూలై 20 ఆ ప్రాంతంలో మాస్కోకు బయలు దేరుతుందనీ మంత్రివర్గ ప్రధాన కార్యదర్శి తెలిపారు.

సైకిళ్ళపై పన్నురద్దు

మద్రాసు కార్పొరేషన్‌చర్య

మద్రాసు, జూలై 17

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మద్రాసు కార్పొరేషన్ సైకిళ్ళమీద పన్నును రద్దుపరచింది.

మద్రాసునగరంలో రమారమి 50 వేల సైకిళ్ళున్నాయి.

శాంతిసాధనకు రష్యా తూర్పుజర్మనీల సమష్టి కృషి: ఉభయప్రభుత్వాల సంయుక్తప్రకటన

బెర్లిన్, జూలై 17

ప్రపంచశాంతి రక్షణకు, యూరపు భద్రతకు, శాంతియుత ప్రజాతంత్ర మార్గాలద్వారా జర్మనీ ఏకీకరణకు కలిసిమెలిసి కృషి సాగిస్తానని సోవియట్, తూర్పుజర్మనీ ప్రభుత్వాలు నేడు మాస్కోలో ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. తూర్పు జర్మనీ ఏ. డి. యన్. ఈ విషయాన్ని ప్రచురించింది.

తూర్పుజర్మనీ ప్రధాని ఆటో గ్రోత్వాల్ నాయకత్వాన తూర్పు జర్మనీ ప్రభుత్వ ప్రతినిధివర్గం నిన్ననే మాస్కో వెళ్ళింది.

రెండవ ప్రపంచయుద్ధంలో జర్మనీ ఓడిపోయిన తరువాత జరిగిన ఓడిం బడిక ప్రకారం తూర్పుజర్మనీ భూభాగంలో వు చలసిన సోవియట్ సేనల క్రింద తూర్పుజర్మనీ ప్రభుత్వం పెట్టుకోవలసిన ఖర్చులను సగానికి తగ్గించడానికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించిందని ఈ సంయుక్త ప్రకటన తెలుపుతూంది.

పత్తి, బట్టలు మారకం సంధి

ఇండియా, బర్మాల నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 17

అమెరికానుంచి సహాయంగా తనకు వస్తున్న 25 - 30 వేల బేళ్ల పత్తిని బర్మా ఇండియాకు ఇవ్వడానికీ, ఇండియా బర్మాకు రెండు-రెండున్నర కోట్ల గజాలబట్టను సప్లయి చేయడానికీ ఉభయ ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగింది.

ఈ విధంగా పరస్పరం మార్పుకొనే వస్తువులు ఒక్కొక్కదాని ఖరీదు 38 లక్షల 50 వేల డాలర్లు వుంటుంది.

సోవియట్ పార్టీతో బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ ఏకీభావం

స్టాలిన్ సమస్యపై

లండన్, జూలై 16

వ్యక్తిపూజపై సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న నిర్ణయాలను గురించి వివరాలు తెలుసుకోనేందుకుగాను మాస్కో వెళ్లిన బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు లండన్‌కు తిరిగి వచ్చారు.

స్టాలిన్ హయాములో జరిగిన అన్యాయాలను, అపరాధాలను సరిదిద్దడం కోసం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తీసుకున్న చర్యలకు తాము సంతృప్తి చెందాయని వారు వెల్లడించారు.

సోవియట్ యూనియన్‌లో శాంతి సమయంలోనూ, యుద్ధ సమయంలోనూ కూడా సోషలిజం పెట్టుబడిదారీ విధానం కంటె ఉత్తమమైనదిగా రుజువు చేసుకున్నట్లు తమ పర్యటనలో గ్రహించామన్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ యిచ్చిన వివరణ పూర్తిగా సరైనదేనని బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం కూడా ఒక తీర్మానం చేసింది.

పారిస్, జూలై 18

ప్రధాని నెహ్రూ నేడిక్కడ నుంచి విమానంలో యుగోస్లావియాకు పయనమై వెళ్ళారు యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోతోను, ఈజిప్ట్ అధ్యక్షుడు కర్నల్ నాజర్‌తోను ఆయన బ్రియోనీ దీవిలో సంప్రతింపులు జరుపుతారు.

బక్రీద్ పండుగ కానుక

నేడే విడుదల

ఈ సంవత్సర ఉత్తమహిందీచిత్రం

ఇన్‌స్పెక్టర్

అశోక్‌కుమార్, గీతాబాలి, ప్రాణ్, కె యన్. సింగ్ నటించిన చిత్రం

విజయవాడ .... శేషమహల్
కాకినాడ .... ప్యాలెస్ టాకీస్
త్వరలో గుంటూరు - ఆనందమహల్

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర
రామ్‌భాయ్ పటేల్ అండ్ సన్స్ గాంధినగరం, విజయవాడ-2

టినోపాల్ తెల్ల బట్టలను అత్యంత తెలుపుగా జేయును

తెలుపు, మెరిసే తెలుపు, తెలుపులో అత్యంత తెలుపు. టినోపాల్‌తోమాత్రమే ఇది సంభవమగును. టినోపాల్‌ను ఉపయోగించిన తరువాత మీ తెల్లబట్టల యొక్క కాంతికి మరియు మెరుగునకు మీరు ఆశ్చర్యపడెదరు. మీ తెల్లబట్టలకు అమితమైన నాణ్యతను గలిగించు నిమిత్తం, టినోపాల్ కొంచెమేచాలును.

టినోపాల్ బి. ఆర్. గెయిగీ, యస్. ఎ. వారిచే స్విట్జర్‌లాండ్‌వారి రిజిస్టరు ట్రేడ్‌మార్కు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త:— కాట్రగడ్డ రాజగోపాలరావు — ముద్రణ: స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, బకింగ్‌హాంపేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, [illegible]